



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 261 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 28 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 261 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 28 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# కార్యకర్తలే మా అధినేతలు
# వారే మా ప్రాణం

### కడపలో ప్రారంభమైన టీడీపీ మహానాడు, తొలిరోజు ప్రసంగించిన చంద్రబాబు



- పార్టీకి కార్యకర్తలే అసలైన యజమానులని ఉద్ఘాటన
- వారి త్యాగాలను వృథా పోనివ్వమని, అండగా ఉంటామని భరోసా
- సంక్షేమం, అభివృద్ధిలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని వెల్లడి
- రాబోయే ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు గెలవాలని పిలుపు
- గత ప్రభుత్వ పాలనపై విమర్శలు, భవిష్యత్ ప్రణాళికల వెల్లడి

వివరాలు 2లో..

## థియేటర్ల బంద్ వ్యవహారం... జనసేన నేతపై వేటు వేసిన పవన్ కల్యాణ్

- థియేటర్ల బంద్ ప్రకటన వెనుక జనసేన నేత ఉన్నాడంటూ వార్తలు
- అత్తి సత్యనారాయణపై వేటు వేసిన పవన్
- పార్టీ సభ్యత్వం కూడా రద్దు



పెన్ పవర్ డెస్క్:సినిమా థియేటర్ల బంద్ వ్యవహారం కీలక మలుపు తిరిగిం ది. ఈ వ్యవహారం వెనుక జనసేన నేత ఉన్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజమండ్రి జనసేన ఇన్చార్జ్

వివరాలు 2లో..

## కొడాలి నానిని చూసేందుకు ఎవరూ రావద్దు



- శస్త్ర చికిత్స తర్వాత హైదరాబాద్ లోని నివాసంలో ఉంటున్న కొడాలి నాని
- ఇటీవల ఓ వివాహ రిసెప్షన్ కు హాజరైన నాని
- నాని కోలుకున్నారనే భావనతో ఆయనను కలిసేందుకు సిద్ధమవుతున్న వైసీపీ శ్రేణులు

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి కొడాలి నానికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో,

వివరాలు 2లో..

### రెండో విడత పద్మ పురస్కారాలు:
## శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

- ఢిల్లీలో ఘనంగా పద్మ పురస్కారాల రెండో విడత కార్యక్రమం
- నటి శోభనకు పద్మభూషణ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణకు పద్మశ్రీ
- ఏపీ నుంచి వి. రాఘవేంద్రాచార్య, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణలకు పద్మశ్రీలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళ వారం సాయంత్రం పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం

వివరాలు 2లో..

## సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదు



- పాకిస్థాన్‌ను హెచ్చరిస్తూనే.. సర్దార్ పటేల్‌ను గుర్తు చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ
- ఉగ్రదాడులతో భారత్‌లో అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోమని ప్రధాని మోదీ
- సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదన్న ప్రధాని
- ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోందని మోదీ వ్యాఖ్య
- పాక్‌లో ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారని ఆరోపణ
- శాంతిని కోరుకుంటాం, కానీ పరోక్ష యుద్ధంతో వస్తే సహించబోమని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు

- తెనాలిలో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు
- చంద్రబాబు ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని జగన్ ఆరోపణ
- పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చారని విమర్శ
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ధ్వజం
- హక్కులను కాలరాస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణల నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఉటంకిస్తూ ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై

వివరాలు 2లో..

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం

- కడపలో అంగరంగ వైభవంగా మహానాడు
- వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అద్భుత ప్రసంగం
- ఎన్టీఆర్ ఆశయాలు.. చంద్రబాబు విజన్‌తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపు
- విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహానాడుకు తరలివచ్చిన నేతలు, కార్యకర్తలకు ఆయన ఘన స్వాగతం పలికారు. తాను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చానని.. ఆ తరువాత గాజువాక ప్రజానీకం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగా..

వివరాలు 2లో..

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్కేపై సీఐడీ కేసు నమోదు

- మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసు
- ఆర్కేను 127వ నిందితుడిగా చేర్చిన సీఐడీ
- ఇప్పటికే ఈ కేసులో వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్ట్

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత ఆళ్ల రామకృ ష్ణారెడ్డి (ఆర్కే) పై ఆంధ్రప్ర దేశ్ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. 2021లో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి



వివరాలు 2లో..

## ప్రపంచానికి 'సిందూర్' ప్రాముఖ్యత తెలిసింది

- ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి భారతీయ సిందూరం ప్రాముఖ్యతను చాటామన్న అమిత్ షా
- పాక్ ఉగ్రస్థావరాలపై దాడులతో దేశం గర్వపడేలా చేశామని వ్యాఖ్య
- మోదీ వల్లే ఇది సాధ్యమైందని, శాంతికి భంగం కలిగించేవారు బాధతో మూలుగుతున్నారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారతీయ మహిళల నుదుటిన వెలిగే సిందూరం యొక్క ప్రాముఖ్యతను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# విస్తరణకు వేళాయె

తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు లైన్ క్లియర్ అయింది. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు అధినాయకత్వంతో చర్చించిన అనంతరం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలిసింది. తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శుభముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం.

**ఆశావహులు ఎక్కువే...**

బీసీ సమాజికవర్గం నుంచి ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా ఇద్దరి పేర్లు ఉన్నాయి. ఎస్టీ సామాజికవర్గం కింద బాలూ నాయక్ పేరు ఖరారయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. ఇక రెడ్డి సామాజికవర్గంలో సుదర్శన్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తున్నా ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో సుదర్శన్ రెడ్డికే అవకాశాలున్నాయంటున్నారు. మరొక వైపు ఎస్సీ సామాజికవర్గం కింద గడ్డం వివేక్ పేరు కూడా పరిశీలనలో ఉంది. గడ్డం వివేక్ కు మంత్రి పదవి ఇస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా ఇవ్వాల్సి వస్తుందని భావిస్తే ఆయన స్థానంలో మరొకరికి అవకాశం దక్కే ఛాన్సు ఉందని అంటున్నారు.

**బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని...**

బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా మంత్రివర్గంలో ఎంపిక చేయాలని కూడా అధినాయకత్వంతో రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలకు కూడా కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండగా ఇప్పటి వరకూ విస్తరణ జరగక పోవడంతో నాయకుల్లోనూ, ఆశావహుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా ఉంది. మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగిన తర్వాత ముహూర్తం విస్తరణకు ఫిక్స్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. మరోసారి ఈ నెల 30వ తేదీన ఢిల్లీకి వెళ్లి ముహూర్తాన్ని నిర్ణయించనున్నారు.

# ప్రపంచానికి 'సిందూర్' ప్రాముఖ్యత తెలిసింది

- మొదటి పేజి తరువాయి

ప్రపంచానికి తెలియజేశామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిందని అన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించి, దేశం గర్వపడేలా చేశామని, ఇది కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే సాధ్యమైందని ఆయన కొనియాడారు.

దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన శక్తులను వెనక్కి తరిమికొట్టామని, ఇప్పుడు వారు తమ చర్యలకు పశ్చాత్తాపంతో బాధపడుతున్నారని అమిత్ షా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, నిఘా వర్గాల కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుతమైన సమన్వయం వల్లే 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని ఆయన గతంలోనూ పలుమార్లు స్పష్టం చేశారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. వీటిలో రెండు ప్రధాన ఉగ్ర కార్యాలయాలు కూడా ఉన్నట్లు అమిత్ షా గతంలో తెలిపారు. అయితే, ఈ దాడుల్లో పాకిస్థానీ పౌరులకు గానీ, వారి సైనిక స్థావరాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ప్రభుత్వ, సైనిక వర్గాలు వెల్లడించాయి.

# కార్యకర్తలే మా అధినేతలు వారే మా ప్రాణం...

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, పార్టీకి ప్రాణశక్తితో పాటు ఆయుధం కూడా వారేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంగళవారం కడపలో ప్రారంభమైన మహానాడు తొలిరోజు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం, పహల్గాం దుర్ఘటన మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సైనికులకు, అలాగే పార్టీలో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా కడప గడ్డపై దీనిని నిర్వహించడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తన మనసు ఉప్పొంగుతోందని, వారి త్యాగాలను ఎప్పటికీ వృథా కానివ్వమని, వారికి అన్ని విధాలా అండగా నిలబడి సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు.

**కార్యకర్తల పోరాటమే అద్భుత విజయానికి కారణం**

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన అసాధారణ విజయం కార్యకర్తల పోరాట పటిమ, త్యాగాల వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్ల వాటాతో చరిత్ర సృష్టించామంటే దానికి పసుపు సైనికులే కారణమని కొనియాడారు. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం కూడా ఈ భారీ విజయానికి దోహదపడిందని తెలిపారు. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తల వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని, ఈ విషయాన్ని ప్రతి నాయకుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. "43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను మనం ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందన్న వారి పనే అయిపోయింది కానీ, టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది," అని చంద్రబాబు ఉద్వేగంగా అన్నారు.

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధించారని, అయినా ఎవరూ జెండా దించలేదని గుర్తుచేశారు. "మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలారు. అలాంటి ఎందరో కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను," అని చంద్రబాబు తెలిపారు.

**పాలనలో టీడీపీనే ట్రెండ్ సెట్టర్**

సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలనలో తెలుగుదేశం పార్టీయే ట్రెండ్ సెట్టర్ అని చంద్రబాబు అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి మహిళలకు ఆస్తిహక్కు వరకు, రూ.2కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకు, రూ.30 పింఛన్ నుంచి నేటి రూ.4000 పింఛన్ వరకు అనేక కార్యక్రమాలకు టీడీపీనే శ్రీకారం చుట్టిందని వివరించారు. దీపం పథకం, డ్వాక్రా సంఘాల సాధికారత, ఐటీ ఉద్యోగాల కల్పన, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం వంటివి టీడీపీ ఘనతలేనని పేర్కొన్నారు. "ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు, ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు, పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి ఒక ప్రాంతీయ పార్టీగా రికార్డు సృష్టించామని గుర్తుచేశారు.

**అవినీతిపై రాజీలేని పోరాటం, భవిష్యత్ ప్రణాళికలు**

తాను నిత్య విద్యార్థినని, ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు సేవ చేస్తానని చంద్రబాబు తెలిపారు. అవినీతిపై టీడీపీ మొదటి నుంచీ రాజీలేని పోరాటం చేసిందని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు ఇది కొనసాగిందని అన్నారు. ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై తాము చేసిన ఉద్యమం ఫలితాలు నేడు కనిపిస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణకు ఆదేశాలిచ్చామని, దోచుకున్న సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు.

భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తామని, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. "ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్‌లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను" అని ప్రకటించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన, ప్రతి ఒక్కరి ఆదాయం రూ.55 లక్షలకు పెంచడం, జీరో పావర్టీ సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

**సంక్షేమ పథకాలు, పెట్టుబడులు**

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు తెలిపారు. 64 లక్షల మందికి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, దీపం పథకం ద్వారా కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో తల్లికి వందనం అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, 11 నెలల్లో 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపి రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు, 4 లక్షల 57 వేల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. పెద్ద నోట్లు రద్దు చేస్తేనే దేశంలో అవినీతి పోతుందని, తాను ఈ మేరకు ప్రధానికి నివేదిక ఇచ్చానని గుర్తుచేశారు.

**సీమ అభివృద్ధి, పార్టీ బలోపేతం**

రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చింది టీడీపీయేనని, తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు పూర్తిచేశామని చంద్రబాబు అన్నారు. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులను పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పార్టీలో కింది స్థాయి నుంచి నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలని, దానికి ఈ మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను, తెలుగుజాతిని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపే వరకు నిరంతరం పనిచేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

# సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదు

దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు.

"ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని మోదీ అన్నారు.

తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు.

## తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు

- మొదటి పేజి తరువాయి

తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఈ ఘటనే నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, పోలీసులకు అడ్డూ అదుపూ లేని అధికారాలను కట్టబెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన కరువైందని, పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను గాలికొదిలేసి కఠినమైన 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన తరగతులు (బీసీ), గిరిజనులు (ఎస్టీ), మైనారిటీ వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తెనాలిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అయితా నగర్‌కు చెందిన దళిత, మైనారిటీ యువకులైన చెబ్రోలు జాన్ విక్టర్, దోమ రాకేష్, షేక్ బాబులాల్‌లపై పట్టపగలు పోలీసులు దారుణంగా దాడి చేశారని జగన్ తెలిపారు. "బాధితులను రోడ్డుపై కూర్చోబెట్టి, వారి పాదాలపై లాఠీలతో విచక్షణారహితంగా కొట్టారు. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారి కాళ్లను తొక్కి పట్టుకుంటే, మరో అధికారి పైశాచికంగా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న ఇతర సిబ్బంది ఈ అమానుష ఘటనను వీడియో తీస్తూ, నవ్వుతూ, పాత లాఠీలు విరిగిపోతే కొత్తవి అందించడం అత్యంత హేయమైన చర్య" అని జగన్ పేర్కొన్నారు. ఈ దారుణమైన సంఘటన దాదాపు నెలరోజుల పాటు వెలుగు చూడకుండా దాచిపెట్టారని, స్థానికులు భయంతో నోరు మెదపలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఒక వీడియో వైరల్ అయిన తర్వాతే ఈ అరాచకం బయటపడిందని, ఈ ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణానికి ఇది నిదర్శనమని జగన్ విమర్శించారు. "ఇది కేవలం వెలుగులోకి వచ్చిన ఒక్క ఘటన మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో అఘాయిత్యాలు భయం, బెదిరింపుల కారణంగా వెలుగు చూడటం లేదు. పోలీసులు థర్డ్-డిగ్రీ చిత్రహింసలకు పాల్పడుతున్నారు, చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు, ప్రజాస్వామ్య పునాదులను నిర్లజ్జగా అపహాస్యం చేస్తున్నారు. ఈ అడ్డూ అదుపూ లేని సంస్కృతి చట్ట అమలుపై ప్రజలకున్న నమ్మకాన్ని నాశనం చేస్తోంది, రాజ్యాంగాన్ని కేవలం కాగితపు ముక్కగా మార్చేసింది" అని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని, రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని జగన్ అభివర్ణించారు. "సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టడమే పోలీసుల పని, వారే న్యాయమూర్తులుగా, శిక్షలు అమలు చేసేవారిగా మారడం కాదు. బహిరంగంగా కొట్టడమనేది ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు. ఈ క్రూరత్వానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి" అని జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రజల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# కొడాలి నానిని చూసేందుకు ఎవరూ రావద్దు

- మొదటి పేజి తరువాయి

ఆయనను పరామర్శించేందుకు గుడివాడ నియోజ కవర్గం నుంచి గానీ, ఇతర ప్రాంతాల నుంచి గానీ అభిమానులు, వైసీపీ శ్రేణులు హైదరాబాద్ రావద్దని ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైసీపీ నేత దుక్కిపాటి శశిభూషణ్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. శస్త్రచికిత్స అనంతరం కొడాలి నానికి ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని, ఎక్కువ మంది వ్యక్తులను కలిస్తే ఆయన ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు సూచించినట్లు శశిభూషణ్ తెలిపారు. ముఖ్యంగా కొవిడ్ పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఇటీవల కొడాలి నాని తప్పనిసరి పరిస్థితుల్లో ఓ సన్నిహిత మిత్రుడి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారని, ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన ఆరోగ్యం కుదుటపడిందని కొందరు భావిస్తున్నారని... ఈ క్రమంలోనే పలువురు ఆయనను పరామర్శించేందుకు హైదరాబాద్ వస్తున్నట్లు తెలిసిందని,

అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఇది శ్రేయస్కరం కాదని అన్నారు. మరో రెండు నెలల్లో కొడాలి నాని పూర్తి ఆరోగ్యంతో అందరికీ అందుబాటులోకి వస్తారని శశిభూషణ్ స్పష్టం చేశారు. అప్పటివరకు అందరూ సహకరించాలని కోరారు. కాగా, కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో ప్రాథమిక చికిత్స తీసుకున్న అనంతరం, మెరుగైన వైద్యం కోసం ముంబై వెళ్లిన విషయం తెలిసిందే. ముంబైలో ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు.

## థియేటర్ల బంద్ వ్యవహారం... జనసేన నేతపై వేటు వేసిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

అత్తి సత్యనారాయణపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వేటువేశారు. ఆయన పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేశారు.

ఆయనపై వచ్చిన ఆరోపణలు సత్యమా? అసత్యమా? అని తేలేంత వరకు పార్టీకి దూరంగా ఉండాలని ఆదేశించారు. ఈ మేరకు జనసేన పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. అత్తి సత్యనారాయణకు సినీ డిస్ట్రిబ్యూటర్ గా ఎంతో పేరు ఉంది.

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర అధ్యక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ కుటుం సభ్యులతో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అనుక్షణం భుజం తట్టి సహకారం అందిస్తున్న పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహానాడులో మొదటి ప్రసంగం చేస్తుండడాన్న తన జీవితంలో మరచిపోలేనని తెలిపారు. ఇది తనకు దక్కిన గౌరవం ఒక్కటే కాదని.. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు.

పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి తానే నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. కాగా, కడపలో మహానాడు పెడదామంటే ఎన్నో అపోహలు లేవనెత్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ, ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహకారం, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇచ్చిన తోడ్పాటు చాలా అద్భుతమని తెలిపారు. నందమూరి తారక రామారావు ఆశయాలు.. చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారని... కానీ, 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'వాట్ సీబీఎన్ థింక్ టుడే ది నేషన్ థింక్ టుమారో' అనే నినాదం మొదలైందన్నారు. అందరం విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలన్నారు. టీడీపీకి అనుభవం ఉన్న నాయకత్వం చంద్రబాబు ద్వారా.. యువ నాయకత్వం లోకేశ్ ద్వారా వచ్చాయని, కీర్తిశేషులు ఎన్టీఆర్ ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ ఆచంద్రార్కం కొనసాగుతుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్కేపై సీఐడీ కేసు నమోదు

- మొదటి పేజి తరువాయి

ఈ కేసు నమోదైంది. ఈ దాడి కేసులో ఆయన్ను 127వ నిందితుడిగా సీఐడీ పోలీసులు చేర్చారు.

వివరాల్లోకి వెళితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, 2021 అక్టోబర్ 19న మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అయితే, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత, ఈ దాడి కేసును కూటమి ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ కేసు విచారణను సీఐడీ వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్ట్ అయ్యారు.

## రెండో విడత పద్మ పురస్కారాలు: శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

- మొదటి పేజి తరువాయి


అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులతో పాటు మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా జరిగిన రెండో విడత కార్యక్రమంలో మరికొందరు ప్రముఖులు ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి శోభన పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వి. రాఘవేంద్రాచార్య పంచముఖి (సాహిత్యం, విద్య), ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ (సాహిత్యం, విద్య) కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌కు పద్మభూషణ్ పురస్కారం లభించింది.



పెన్ పవర్ ప్రకాశం

## అంకమ్మ తల్లి ఆలయం పై అపోహలు నమ్మొద్దు

### బిజెపి నేత ఘట్టమనేని హరిబాబు



**కందుకూరు పెన్ పవర్, మే 27**

గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయం పై సృష్టించే వదంతులు, అపోహలు నమ్మొద్దని ఆలయం వైభవోపేతంగా నిర్మించారని, ఆలయ ప్రతిష్టను దెబ్బతీయొద్దని కందుకూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు కోరారు. పట్టణంలో వెలసియున్న అంకమ్మ తల్లి దేవాలయం వైభవోపేతంగా గుడి పునర్నిర్మాణం మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పర్యవేక్షణలో అద్భుతంగా జరిగిందని, అనేవిటి మండపం కూడా అద్భుతంగా నిర్మిస్తున్నారని అన్నారు. కమిటీ సభ్యులకు సహకరించుచున్న దాతలకు ధన్యవాదములు తెలిపారు. ఏ రూపంలో కూడా అంకమ్మ తల్లి దేవాలయమునకు ఆదాయ వనరులు లేనందువలన గుడి చుట్టూ ప్రక్కల ఉన్న ఖాళీ స్థలంలో శాశ్వత వ్యాపార సముదాయము నిర్మాణమునకు తన వంతు కృషి కొనసాగిస్తూ హైందవేతరులు ఎవరికి కూడా అవకాశం లేకుండా షాపులను వేలం పాటలు పారదర్శకంగా నిర్వహించుటకు ప్రోత్సహించిన ప్రస్తుత శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి భారతీయ జనతా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలోని కొందరు వ్యక్తులు పక్కాగా రూములు నిర్మిస్తే తిరునాళ్ల జరుపుకునే సమయంలో భక్తులకు స్థలం చాలదని అపోహ పడుతున్నారు. రూములు నిర్మాణం చేసిన తరువాత కూడా ఎంత పెద్ద వాహనములు అయినా ప్రదక్షణ చేసే విధంగా ఎమ్మెల్యే అధికారులు నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయము దగ్గరగా వెళ్లి పరిశీలిస్తే ఎవరికైనా అవగతమవుతుంది తిరునాళ్లు జరుగు సమయంలో ఇబ్బంది అంటున్నారు గత 50 సంవత్సరముల నుండి ప్రతి ఒక్క తిరుణాళ్లను దగ్గరగా చూస్తున్నాము అంతా ఖాళీగా ఉన్నప్పుడు పట్టణ జనాభా తక్కువగా ఉన్నప్పుడు గుడి ముందర ఒక కరెంటు ప్రభ వెనుక వైపు ఒక కరెంటు ప్రభ అమ్మవారి భక్తులు ఏర్పాటు చేసేవారు. మిగిలిన వారు నాలుగు లేక ఐదు ప్రభలను భక్తులు నాంచారమ్మ గుడి దగ్గర ఫాదర్ బంగ్లా స్థలంలో, వ్యవసాయ మార్కెట్ యార్డు స్థలంలో ఏర్పాటు చేసుకునేవారు అక్కడ ఎప్పటికీ ఇబ్బంది రాదు అని అన్నారు. ఇంకా అవసరమైతే దేవాలయమునకు ఉత్తరం వైపునున్న భక్త సమూహం వారు టి ఆర్ ఆర్ కాంపౌండ్ లో కూడా ఏర్పాటు చేసుకొనవచ్చును అలా ఏర్పాటు చేసుకున్న ఎడల గతం కంటే కూడా ఎక్కువ స్థలం భక్తులకు ఉపయోగపడుతుంది అని అన్నారు. ఎటువంటి ఒత్తిడి అవసరం లేదు పట్టణ ప్రజల సహకారంతో గుడిని వైభవోపేతంగా నిర్మించుకొని ధూప దీప నైవేద్యాలకు పరిశుభ్రంగా ఉంచుకొనుటకు నెలవారి నిధులు లేకుంటే ఆ తల్లి వైభవానికి ఆటంకం ఏర్పడుతుంది అని అన్నారు. కావున పట్టణ ప్రజలు నిన్న జరిగిన పాటలలో రూములు పాడుకున్నవారు అద్దెలు సక్రమంగా చెల్లించి గుడి యొక్క అభివృద్ధికి దోహదపడాలని భారతీయ జనతా పార్టీ తరపున కోరుతున్నట్లు హరిబాబు తెలిపారు.

## ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే ఏలూరి - ఎమ్మెల్యే ఏలూరి సిఫారసుతో అత్యవసర వైద్యానికి ఎల్ఓసీ ద్వారా రూ 6.75 లక్షలు మంజూరు - ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో అందజేసిన నాయకులు

**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ మే 27**

ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యతను ఇస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆపదలో అత్యవసర చికిత్స పొందుతున్న ఇరువురికి ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు ఆరు లక్షల 75 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నాయకులు క్యాంపు కార్యాలయం ప్రతినిధులు బాధితులకు అందజేశారు. మార్టూరు మండలం నాగరాజు పల్లి గ్రామానికి చెందిన సత్తెనపల్లి రవీంద్ర గుండెకు సంబంధించిన సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. అందులో భాగంగా మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ ఆసుపత్రిలో పరీక్షించిన చేయించుకోగా, వైద్యులు గుండె వేగంగా కొట్టుకుంటుందని నిర్ధారించారు. దీనికోసం గుండె పై భాగమున ఫేస్ మేకర్ అమర్చితే ఈ సమస్య తొలగుతుందని వైద్యులు సూచించారు. ( ఫేస్ మేకర్ అమర్చితే గుండె వేగాన్ని కంట్రోల్ చేయడానికి ఇది ఉపయోగ పడుతుంది). వీరు ఆర్థికంగా పేద కుటుంబానికి చెందినవారు కావడంతో, గుండెకు సంబంధించిన ఆపరేషన్ నిమిత్తం వైద్య ఖర్చులు పెట్టుకోలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు మిన్నకంటి రవి , ఈ సమస్య ను వెంటనే ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకురావడంతో, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళగిరి ఎన్ఆర్ఐ మెడికల్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడటం జరిగింది. పేషెంట్ సమస్య అడిగి తెలుసుకున్నారు. ఇది తీవ్ర సమస్యగా భావించి వెంటనే సీఎం రక్షణ నిధి నుంచి ఎల్ఓసీ ద్వారా 4లక్షల 50 వేల రూపాయలు చెక్కు రూపంలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయడం జరిగింది. ఆపరేషన్ చేయించుకోలేని స్థితిలో ఉన్న సత్తెనపల్లి రవీంద్ర కు తను మంచి జీవితాన్ని గడపడానికి ఈ సాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎమ్మెల్యే ఏలూరి పేషెంట్ యొక్క ఆర్థిక పరిస్థితిని చూసి, సహాయం చేయాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి సత్తెనపల్లి రవీంద్ర కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించి సీఎం రక్షణ నిధి నుంచి చెక్కు త్వరగా వచ్చేలాగా ఎంతో కృషి చేశారు. కారంచేడు మండలం కొడవలివారి పాలెం గ్రామానికి చెందిన కుమ్మరి శ్రావణ్ కుమార్. లివర్ సంబంధిత సమస్యతో భాదపడుతున్నాడు. ఒంగోలు లో కిమ్స్ హాస్పిటల్ లో మూడు రోజుల క్రితం పరీక్షలు చేయించుకోగ డాక్టర్లు లివర్ డ్యామేజ్ అయిందని నిర్ధారించారు. సుమారు 80% వరకు లివర్ డ్యామేజ్ అవ్వడం వల్ల లివర్ లో నీరు చేరటం తో, లివర్ ఇన్ఫెక్షన్ అయ్యింది. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. మూడు రోజుల నుంచి ఐసియు లో పెట్టడం జరిగింది. ఈయన ఆర్థికంగా పేద కుటుంబానికి చెందినవాడు. ఆపరేషన్ చేయించుకునే స్తోమత లేదు. పేషంట్ తరపు బంధువులు, గ్రామ టీడీపీ నాయకులు కొసరాజు సురేంద్ర బాబు ఆదివారం సాయంత్రం ఇసుక దర్శి లోని క్యాంపు కార్యాలయనికి వచ్చి పేషంట్ పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సీఎంఓ తో మాట్లాడి సోమవారం సాయంత్రమే చెక్ వచ్చేలా ఎంతగానో కృషి చేయడం జరిగింది. ఈ విధంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధితుడికి ఒక్క రోజులోనే చెక్కు వచ్చే విధంగా విశేష కృషి చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, తన వైద్యానికి అయ్యే ఖర్చుల కోసం సీఎం రక్షణ నిధి నుంచి 2 లక్షల 25 వేల రూపాయలను శాంక్షన్ చేపించిన చెక్కును మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఇవ్వటం జరిగింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి ఈ సాయం ఎంతగానో ఉపయోగ పడతాయి. ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని మరోసారి ఋజువు చేసింది. గత వైసిపి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద వచ్చే నిధులను ఆపివేసి పేద ప్రజలకు అన్యాయం చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎంఆర్ఎఫ్ తిరిగి ప్రారంభించి ఎంతోమంది పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది. ఇప్పటివరకు పర్చూరు నియోజకవర్గంలో రెగ్యులర్ సియంఆర్ఎఫ్ లు 709 మందికి 3 కోట్ల 89 లక్షలు వచ్చాయి.. అలాగే ఎల్ఓసీ లు 47 మందికి 1 కోటి 7 లక్షలు రూపాయల ఆర్థిక సాయం అందింది.. ఇలా రెండు కలిపి మొత్తంగా దాదాపు 5 కోట్లు రూపాయలు పర్చూరు నియోజకవర్గంలో వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలకు ఆర్థిక సాయం అందింది.. నియోజవర్గంలోని పేద ప్రజలకు ఇంత భారీ మొత్తంలో ఆర్థిక సాయం రావటానికి ఎమ్మెల్యే ఏలూరి కృషి ఎంతగానో ఉంది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సీఎంఓ కార్యాలయం వారితో మాట్లాడి, త్వరితగతిన బాధితులకు సాయం అందేలాగా చర్యలు తీసుకుంటున్నారు.





### మహిళల మెరుగైన జీవనోపాధి కోసం

## రుణాలు మంజూరు చేయాలి

- బ్యాంకర్లకు కలెక్టర్ సూచన










**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 27**

మహిళా శక్తిని కుటుంబ, సమాజ చోదక శక్తిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. బ్యాంకర్లు కూడా స్వయం సహాయక సంఘ (ఎస్.హెచ్.జి) సభ్యులకు ఈ దిశగా రుణాలు ఇచ్చి అండగా నిలవాలని ఆమె కోరారు. ఎస్. హెచ్.జి. మహిళలకు 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ఇచ్చే వార్షిక రుణ, జీవనోపాధి కార్యాచరణ ప్రణాళిక పై మంగళవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో డీ.ఆర్.డి.ఏ, మెప్మా అధికారులతోనూ, బ్యాంకర్లతోనూ కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా జనాభాలో నాలుగో వంతుగా సుమారు నాలుగున్నర లక్షల మంది. స్వయం సహాయక సంఘ మహిళలు ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో బలమైన సంఘటిత ఆర్థిక శక్తిగా స్వయం సహాయక మహిళలు ఉన్నందున ప్రస్తుతం వివిధ ప్రత్యేక ఇతివృత్తాలతో యోగా సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎస్.హెచ్.జి. మహిళలతో యోగాసన కార్యక్రమాలు ప్రకాశం జిల్లాలో నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళా వ్యాపారవేత్త తయారు కావాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దృష్ట్యా వ్యక్తిగత అవసరాల కంటే మెరుగైన జీవనోపాది కోసం రుణాలు మంజూరు చేసేలా డిఆర్డిఏ ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. డిఆర్డిఏ తో బ్యాంకర్లు సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు. బోగస్ గ్రూపులను, రుణాలు తీసుకోవడంలో డూప్లికేషన్ లను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. మహిళలు పొదుపు చేసుకున్న డబ్బులలో 10% నిల్వ ఉంచి మిగతా నిధులను వారికే రుణాలుగా మంజూరు చేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. లక్ష మంది మహిళా వ్యాపారవేత్తలను తయారు చేసే క్రమంలో జూన్ 5వ తేదీ నాటికి మన జిల్లాలో 1720 యూనిట్లు అందుబాటులోకి రావాలనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యమని ఆమె తెలిపారు. వీరికి సుమారు రూ.23 కోట్ల రుణాలు అవసరమని అధికారులు గుర్తించినందున సత్వరమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.6759.13 కోట్ల రుణ ప్రణాళికను అధికారులు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. రుణాల మంజూరులో ఎలాంటి జాప్యం చేయవద్దని, దరఖాస్తును ఆమోదించడమో తిరస్కరించటమో. చేయాలి తప్ప పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. కొత్త యూనిట్ల ఏర్పాటు కోసం మంజూరు అయిన రుణాల చెక్కులను ఈ సందర్భంగా లబ్దిదారులకు కలెక్టర్ అందించారు. 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక పోస్టరును ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు, బ్యాంకర్లు ఆవిష్కరించారు. ఎల్.డీ.ఎం. రమేష్ మాట్లాడుతూ త్వరగా సబ్సిడీ క్రెడిట్ అయ్యేలా పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకం కింద యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని డిఆర్డిఏ అధికారులకు సూచించారు. డిఆర్డిఏ పి.డి. నారాయణ మాట్లాడుతూ ఎస్. హెచ్.జి. మహిళలకు ఇచ్చే వ్యక్తిగత రుణాలకు డిఆర్డిఏ నే షూరిటీ ఇస్తుందని చెప్పారు. లబ్దిదారుల రుణాలు తిరిగి చెల్లించే విషయంలో బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. కాగా డిఆర్డీఏ అధికారుల మార్గదర్శకత్వం, బ్యాంకర్ల ఆర్థిక సహాయంతో ఆర్థిక స్వావలంబన సాధించిన పలువురు మహిళా వ్యాపారవేత్తలు ఈ సందర్భంగా తమ అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పి.డి. శ్రీహర్, డిఆర్డిఏ డి.పి.ఎం.లు, ఏ.పి.ఎం.లు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.




# శబరిమల దేవస్థానం మాస పూజలలో ప్రతి నెలలో కూడా నిత్య అన్నదానం

## ఏబీఏపీ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శంకరాచార్యులు





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మే 27**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ జనరల్ బాడీ సమావేశం కడప జిల్లా చిలమకూరు శ్రీరాజరాజేశ్వరి దేవస్థానంలో రాష్ట్ర కార్యదర్శి జీ జయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఏబీఏపీ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శంకరాచార్యులు తెలిపారు. కార్య క్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్ శంకరా చార్యులు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా బి. హరిప్రసాద్, ఏబీఏపీ ట్రస్టీ సభ్యులు వై బాలాంజనేయులు తదితరులు పాల్గొనట్లు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు శంకరాచార్యులు మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆంధ్రప్రదేశ్ శాఖ వారు శబరిమలకు ప్రతి నెల మాస పూజలకు వెళ్ళే భక్తులకు నీలక్కల్ సమీపంలోని నారాణం తోడు వద్ద ఏబీఏపీ అన్న దానం దగ్గర ప్రతి నెలా అన్నదానం జరుగుతున్నదని, కనుక యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తులు ఈసదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏబీఏపీ రాష్ట్ర శాఖల ద్వారా అన్ని జిల్లాలలో మా సేవలను విస్తరించి అన్ని పండుగలకు, తిరునాళ్ళకు, జాతరకు ఉచిత అన్నదాన, మజ్జిగ, త్రాగునీరు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి జి.జయచంద్ర ఏబిఏపీ ఆద్వర్యంలో 2024-25లో వివిధ జిల్లాలలో ఏబీఏపీ చేసిన వివిధ సేవల నివేదికను, రాష్ట్ర కోశాధికారి ఒ.రాజశేఖర్ ఆడిట్ రిపోర్ట్ ను సమావేశంలో తెలియజేశారు. అనంతరం పలువురికి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.శేఖర్, కె.మాల్యాద్రి, సహాయ కార్యదర్శి నాగార్జున రాజు, కె.బ్రహ్మయ్య, వాలంటీర్ కమాండర్ కేవీ స్వామి, పి.ఆర్.ఒ రవి కుమార్, నారాయణ రెడ్డి గురుస్వామి, ఎస్.ఇ.సి సభ్యులు యం.అంకయ్య ఎన్.రంగ రాజ్, మురళీ, రామచంద్ర రావు, మణికంఠ, మిత్రబృందం తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి..



**గిద్దలూరు పెన్ పవర్ మే 27**

గిద్దలూరు లోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం నాడు కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది డి.సిద్దయ్య పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పింరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరి విరేశలింగం గొప్ప సంఘసంస్కర్త బహుముఖ ప్రజ్ఞాశాలి బాల్య వివాహాల నిర్మూలన కోసం ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త యని మూఢనమ్మకాలపై యుద్ధం ప్రకటించిన కలియుగ యోధులు కందుకూరి వీరేశలింగం పంతులు అని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తగా రచయితగా వీరేశలింగానికి అనేక లక్షణాలున్నాయి. అవసరమైతే చిరిగిన చోక్క తోడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే గొప్ప నినాదం చేశారని బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడుతూనే వితంతు వివాహాలకు పిలుపునిచ్చారని దేశంలో మొట్టమొదటి వితంతు వివహం ఆయనే జరిపించారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్. ప్రసన్న కుమారి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. రామిరెడ్డి పారా లీగల్ వాలంటీర్ ఏ. మధుసూదన్ రావు యువ ప్రగతి పథం వ్యవస్థా పకులు ఎస్.డి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుణాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### పామూరు సిఐ ఎం. భీమానాయక్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27**

చంద్రశేఖరపురం పట్టణం లోని వడియరాజులనగర్ లో వెలసిన రాచూరి పెద్దమ్మ తల్లి తిరుణాల మహోత్సవము ను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పామూరు సిఐ ఎం భీమా నాయక్ తెలిపారు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఎస్పురం గ్రామ పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు ఈనెల 30వ తేదీ నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు జరిగే తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఒకరికొకరు ఘర్షణకు పాల్పడకుండా శాంతియుతంగా తిరుణాల జరిగే విధంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు ఎవరైనా అల్లర్లకు పాల్పడినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో వరంగల్ కార్యక్రమమును విజయవంతం చేయండి

### కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ జెపి రాజు మాదిగ






**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 27**

ఈరోజు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా భారతదేశ అత్యున్నత పురస్కారంలో భాగంలో ఒకటైన పద్మశ్రీ పురస్కారాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్వీకరించి 31 వ తారీకు వరంగల్ వస్తున్న నేపథ్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలకడానికి మరియు ఎంఆర్పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతం చేయుటకు కనిగిరి నియోజకవర్గ కో ఇంచార్జ్ జేపీ రాజ్ మాదిగ సిఎస్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బలబద్ర శీను మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు నేదరుపల్లి బెంజిమెన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలభద్ర రవి బలబద్ర రాంబాబు వార్ల ఆధ్వర్యంలో ఈరోజు సిఎస్ పురం మండలంలోని కొండబోయినపల్లి, గుంత చెన్నంపల్లి ,అరివేముల, ముండ్లపాడు ,ఏకునాంపురం మరియు వివిధ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి హలో మాదిగ చలో వరంగల్ కార్యక్రమమును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలుగు భాషకు అమూల్య వరం సురవరం

( 1896 మే 28 - 1953 ఆగస్టు 25 )

- మే 28 సురవరం ప్రతాపరెడ్డి జయంతి






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 27**

తెలుగు భాషకు, సాహిత్యానికి నిరుపమానమైన సేవ చేసిన ఘనత సురవరం ప్రతాప రెడ్డి గారికి దక్కుతుంది. గోలకొండ పత్రికతో పాటు సురవరం రచించిన గ్రంథాలు ఆయన కీర్తిని అజరామరం చేశాయి. 1896 మే 28 న మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాలపాడులో రంగమ్మ , నారాయణ రెడ్డి దంపతుల పుణ్య గర్భాన సురవరం ప్రతాప రెడ్డి జన్మించారు. సురవరం పట్టుదలకు మరోపేరు. తెలంగాణాలో కవులు లేరని విమర్శించే వారి నోళ్లు మూయించడం కోసం సురవరం ఎంతో శ్రమించి పరిశోధించి 354 మంది తెలంగాణా ప్రాంత కవుల వివరాలతో గోలకొండ కవుల సంచికను వెలువరించారు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, రామాయణ కాలం నాటి విశేషాలు, భక్త తుకారాం, మొగలాయి కథలు వంటి రచనలు సురవరం లేఖిని నుండి వెలువడ్డాయి. ఆంధ్రుల సాంఘిక చరిత్ర సురవరం కీర్తి కిరీటంలోని కలికితురాయిగా చెప్పవచ్చు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం సురవరం ప్రతాప రెడ్డి పరిశోధనాత్మక దృష్టికి, ఆ గ్రంథ విశిష్టతకు నిదర్శనం. గ్రంథాలయోద్యమానికి సురవరం విశేష కృషి చేసారు. కొంత కాలం పాటు న్యాయవాదిగా కూడా సేవలందించారు.

బహుభాషా పరిజ్ఞానం సురవరం సొత్తు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప రెడ్డి గోలకొండ పత్రికలో రచించిన వ్యాసాలు నిజాం ఆగ్రహానికి కారణమయ్యాయి. ఆంధ్ర గ్రంథాలయ మహాసభతో పాటు ఆంధ్ర సారస్వత పరిషత్తుకు సురవరం అధ్యక్షత వహించారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, వేమన ఆంధ్ర భాషా నిలయం, హిందీ ప్రచార సభ, రెడ్డి హాస్టల్ వంటి సంస్థల అభివృద్ధికి, వికాసానికి సురవరం అవిరళ కృషి చేశారు. రెడ్డి హాస్టల్ ను విద్యానిలయంగా.. సారస్వత నిలయంగా తీర్చిదిద్దారు. విద్యార్థులలో ఉన్నత విలువల వ్యాప్తికి విశేష కృషి చేసారు. తదనంతర కాలంలో సురవరం దృష్టి రాజకీయ రంగం వైపు మరలింది. కాంగ్రెస్ పార్టీ తరపున సురవరం హైదరాబాద్ శాసన సభకు ఎన్నికయ్యారు. అయితే కుట్రలు కుతంత్రాలకు నెలవైన రాజకీయాలంటే ఆయనకు ఏవగింపు కలిగింది. తెలంగాణా సాహిత్య చరిత్రపై చెరగని ముద్ర వేసి తెలుగు భాషా సాహిత్య సంస్కృతుల వికాసానికి అవిశ్రాంత కృషి చేసిన మేధో శిఖరం సురవరం ప్రతాప రెడ్డి 1953 ఆగస్టు 25 న పరమపదించారు. నాటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు స్థాపించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా నామకరణం చేసింది. తెలుగు భాషా సాహిత్యాలు ఉన్నంత కాలం సురవరం ప్రతాప రెడ్డి పేరు శాశ్వతంగా నిలిచే ఉంటుంది.

(ఎం.వి.ఎస్.శాస్త్రి , ఒంగోలు సెల్ 9948409528 )

## భోజన దాత బోయళ్ళ నారాయణరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన చైతన్య రెడ్డి, రిటైర్డ్ టీచర్ కృష్ణమోహన్

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27**

చంద్రశేఖరపురం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 మరియు 1990-91 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో జూన్ 1న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ సమావేశం నిర్వహించుకున్న సందర్భముగా పూర్వ విద్యార్థి మరియు భోజన దాత బోయళ్ళ నారాయణరెడ్డి కి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ ఆహ్వాన పత్రికను పూర్వ విద్యార్థులు చైతన్య రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవంలో పాల్గొనుచున్న అందరికీ భోజన సదుపాయం కల్పిస్తున్న బోయళ్ళ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## టిడిపికి ఎమ్మెల్యే దామచర్ల 25 లక్షల రూపాయలు విరాళం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 27**

కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు 2025 లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తెలుగుదేశం పార్టీకి 25 లక్షలు రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి అందచేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తర్వాత జరిగే మొట్ట మొదటి మహానాడు ని తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.రాష్ట్ర నలుమూలల నుండి కడప వచ్చే వారికి బస,భోజన ఏర్పాటు లో ?ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో దామచర్ల సత్య పాల్గొన్నారు.

## పొదిలిలో జగన్ పర్యటన వాయిదా

### వైకాపా నాయకుల వెల్లడి




**పొదిలి, పెన్ పవర్, మే 27**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పొదిలి పర్యటన వాయిదా పడింది ఈ విషయాన్ని మంగళవారం నాడు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు, వైకాపా నాయకులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు జగన్మోహన్ రెడ్డి బుధవారం నాడు పొదిలిలోని పొగాకు బోర్డును సందర్శించడంతోపాటు పొగాకు రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకుంటారు అందుకోసం జగన్మోహన్ రెడ్డి పర్యటనకై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో జగన్ పర్యటన తాత్కాలికంగా వాయిదా పడిందని ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి చెప్పారు తిరిగి జగన్మోహన్ రెడ్డి పర్యటన వివరాలను వెల్లడిస్తామని ఆయన చెప్పారు సమావేశంలో శివప్రసాద్ రెడ్డి తో పాటు మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి కె.వి.రమణారెడ్డి, రాష్ట్ర వైకాపా నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు, దార్శనికుడు కందుకూరి వీరేశ లింగం పంతులు

## మహిళలకు విద్య అవసరమని, వితంతువులకు పునర్వివాహాలు ఆవశ్యకమని ప్రచారం చేసి మూఢాచారాలను, మూఢనమ్మకాలను, సమాజము లోని దురాచారాలను రూపుమాపడానికి కందుకూరి చేసిన సేవలు చిరస్మరణీయము

### జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు పి స్వరూపరెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ మే 27**

సాంఘిక దురాచారాలను పారద్రోలే ఖడ్గం ఆయన సాహిత్యము. ఆయన కలము నుండి జాలు వారిన ప్రతి అక్షరము సంస్కరణలకు ఊపిరి పోసిన పవనమని మన భారతీయ చరిత్రపుటల్లో చిరస్థానము పొందిన సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు కందుకూరి యని గోదావరి తీరాన జన్మించి తెలుగుజాతి చైతన్యానికి నాంది పలికిన ఆంధ్రుల ఆద్యుడు, ఆరాధ్యుడు, ఆధునిక ఆంధ్ర సమాజ పితామహుడు కందుకూరి యని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు వీరేశం వర్ధంతి ని పురస్కరించు కోని శాఖ గ్రంథాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వీరేశలింగం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వేసవి శిక్షణ శిబిరం లో పిల్లల నుద్దేశించి ప్రసంగించారు. ప్రముఖ సంఘ సంస్కర్త ఈశ్వర చంద్ర విద్యా సాగర్ స్ఫూర్తితో దక్షిణాదిన కందుకూరి వీరేశలింగం పంతులు తొలి వితంతు పునర్వివాహం చేశారని. కందుకూరి వీరేశలింగం పంతులు 'తెలుగులో పునరుజ్జీవనోద్యమ పితామహుడు గా పేరు పొందారని '. ఆయన 1848 ఏప్రిల్ 16న ఆంధ్ర ప్రదేశ్ లోని రాజమండ్రిలో జన్మించారని ఆయన స్థానిక పాఠశాలల్లో చదువుకున్నారని పేర్కొన్నారు , అక్కడ అతని విద్యా నైపుణ్యం మరియు మంచి స్వభావం అతనికి ప్రశంసలు పొందాయన్నారు. 1869లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన వీరేశలింగం ఒక గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయునిగా పని చేయడం ప్రారంభించారని. వీరేశలింగం తెలుగు, సంస్కృతం , ఆంగ్లం అనే మూడు భాషలలో పండితుడని,. తెలుగు భాషలో తొలి నవల రాశారన్నారు. ఆత్మకథ , వ్యాసాన్ని తెలుగు సాహిత్యంలోకి ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదే నన్నారు. ఆధునిక విజ్ఞానంపై తొలి తెలుగు పుస్తకాన్ని కూడా రచించారని. ఇవే కాకుండా తెలుగులో అనేక గేయాలు, నాటకాలు రచించారన్నారు. ప్రముఖ ఆంగ్ల రచనలను తెలుగులోకి అనువదించారని పేర్కొన్నారు. స్త్రీ విముక్తి కోసం ఆయన విస్తృతంగా రాశారని. అతని రచనలు ప్రధానంగా అప్పటి నైతికత, మూఢనమ్మకాలు, ద్వంద్వ ప్రమాణాలు , సమాజంలోని అధోకరణంపై వ్యంగ్యంగా ఉన్నాయని తెలిపారు. అతను వితంతు పునర్వివాహాలను సమర్థించారు , బాల్య వివాహాలను అలాగే చాలా పెద్ద పురుషులకు యువతులను వివాహం చేసుకునే పద్ధతిని ఖండించారని పేర్కొన్నారు. అతని పదునైన విమర్శ అతనికి చాలా మంది శత్రువులను తెచ్చి పెట్టిందని.అతను తన "రాడికల్" ఆలోచనలు మరియు న్యాయవాదుల కోసం బహిరంగంగా ఎగతాళి చేయబడ్డారనన్నారు. బాలికలు , మహిళల విద్య కోసం పాఠశాలలను స్థాపించాడని. అతను డిసెంబర్ 11 , 1881 న ఆంధ్ర ప్రదేశ్‌లో మొదటి వితంతు పునర్వివాహాన్ని కూడా చేసారనిపేర్కొన్నారు . ఆనాటి సంప్రదాయవాద సమాజం అతనిని నిందించిందని. సమాజం యొక్క తీవ్ర అవమానం ఉన్నప్పటికీ, అతను తన జీవితకాలంలో సుమారు 40 మంది వితంతువులను వివాహం చేసుకోవడానికి సహాయం చేశారనన్నారు .ఆయన వివిధ పత్రికలు, జర్నల్‌లను ప్రచురించారని , అందులో అతను స్త్రీలు మరియు విద్య కోసం పోరాడారన్నారు. నూరు మాటలు చెప్పేకంటే ఒక మంచిపని చేసి చూపటం అధిక ప్రయెజనం కల్గిస్తుందని. అని అయన పదే పదే బోధించారని . స్వయంగా ఆచరించారు గూడా. జనుల్లో విద్య వ్యాపించాలని, ప్రజలు తమ హక్కులను గూర్చి తాము తెలిసికోవాలని, స్వేచ్ఛగా బ్రతకాలని ప్రబోధించారన్నారు . అయన తాను మరణించేవరకు క్షణంగూడా కలం వృధాచేయలేదని. తన జాతి జనులకు మేలు కలిగించే, ఉత్తేజం కల్గించే , పనులను చేస్తూ వచ్చారనన్నారు . సమాజంలో మార్పు కోసం కృషిచేసిన తొలినాటి మార్గదర్శకులలో వీరేశలింగం అగ్రగణ్యులని. అయన కూడా అందరూ సంస్కర్తల వలెనె అపార్థాలకు, అవహేళనలు గురయ్యారని పేర్కొన్నారు . ఆయన వాటిని అన్నిటిని దైర్యంగా ఎదిరించి నిల్చిన మహోన్నత వ్యక్తి వీరేశలింగం పంతులు యని ఆయన మంకు మార్గదర్శకుడని పేర్కొన్నారు. నేటి యువత అలాంటి మహానాయకుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అందుకే గ్రంథాలయంలో యువతకు వేసవి శిక్షణ ను ఏర్పాటు చేశారని . ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బ్యాంకర్ల నుంచి కొటేషన్లు స్వీకరణ

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27**

చంద్రశేఖరపురం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానమునకు సంబంధించి పిక్స్ డ్ డిపాజిట్ కు సంబంధించి అత్యధిక వడ్డీ రేటుకు బ్యాంకుల నుంచి కొటేషన్లు స్వీకరిస్తున్నట్లు శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరి రాజు నరసింహబాబు తెలిపారు. జూన్ రెండవ తేదీ ఉదయము 11 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఆసక్తి కలిగిన బ్యాంకర్ల నుంచి కొటేషన్లు కోరుతున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8247714889 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# పారిశుద్ధ్యపు పనులను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి





**పొదిలి, పెన్ పవర్, మే 27**

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం నాడు మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి పారిశుద్ధ్యపు పనులను పరిశీలించారు నగర పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం, బుచ్చన పాలెం గ్రామాలతోపాటు పట్టణంలోని పలు వీధుల్లో ఆయన పర్యటిం చి, పారిశుద్ధ్యపు పనులను పరిశీలించారు అలాగే అవసరమైన సలహాలు సూచనలను సిబ్బందికి అందజేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని తల్లికూతుళ్ళు మృతి






**గుడ్లూరు, పెన్ పవర్, మే 27**

16వ నెంబర్ జాతీయ రహదారిపై మోచర్ల లారీ తల్లి కూతుర్లను ఢీకొనడంతో వారు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం 11 గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోచర్ల గ్రామానికి చెందిన రమాదేవి వయస్సు (45), దాసరి మమత వయసు (30) వారి ఇరువురు వాళ్ళ ఇంటి నుండి పోలేరమ్మ టెంపుల్ కి ఎన్ హెచ్16లో నడుచుకుంటూ వెళుచుండగా వెనక నుండి ఏపీ 39 యుఎఫ్ 8499 నెంబరు గల లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుచు గుద్దగా వారిరువురూ అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలికి చేరుకొని ప్రమాద తీరును పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించి, ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయడమైనదని స్థానిక ఎస్సై వి.వెంకట్రావు తెలిపారు.

# మానసిక వత్తిడిని జయించాలంటే యోగా ఎంతోముఖ్యం

## ఆసనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు -యం.పి.డి.ఓ . రమణ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే 27**



ఉల్లాసభరితమైన జీవనానికి యోగా ప్రక్రియ మేలని, యోగా వల్ల మానసిక వత్తిడి శారీరక వత్తిడిలను జయించవచ్చని ఎంపిడిఓ రమణారెడ్డి పేర్కొన్నారు . యోగా ఆరోగ్యానికి ఎంతోమేలని మానసిక వికాసానికి యోగా అలవాటు చేసుకోవాలన్నారు మంగళవారము మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు, యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు ఉత్తర్వుల మేరకు ఈ నెల 27 నుండి మే 31 వరకు ఈ కార్యాలయ ఆవరణంలో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ప్రతిఒక్కారు తప్పకుండా ఇక్కడ యోగా నేర్చుకొని మీ సచివాలయ పరిధిలో అందరికి నేర్పించాలని సూచించారు , ఈ సందర్భంగా వైద్యాధికారి ఎ. సతీష్ బాబు, యోగా శిక్షకురాలు దుర్గమ్మ అనేక ఆసనాలు వేసి నేర్పించి చక్కటి ఆరోగ్యంగా ఎలా జీవించాలో నేర్పించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటి యం.పి. డి. ఓ. జె.సి. చెన్నారావు, కార్యాలయ పర్యవేక్షకులు డి. విజయ, సీనియర్ సహాయకులు ఐ.ఎస్. తీర్థులు, టైపిస్ట్ పి . ప్రతాప్, స్వచ్ఛ భారత్ యం.ఆర్.సి. బాబురావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు

## యం.పి.డి.ఓ. రమణ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మే 27**

గిద్దలూరు. యోగా ఆరోగ్యానికి ఎంతోమేలు మానసిక వికాసానికి యోగా అలవాటు చేసుకోలేని యం.పి.డి.ఓ . రమణ రెడ్డి అన్నారు, మంగళవారము మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు, యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు ఉత్తర్వుల మేరకు ఈ నెల 27 నుండి మే 31 వరకు ఈ కార్యాలయ ఆవరణంలో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ప్రతిఒక్కారు తప్పకుండా ఇక్కడ యోగా నేర్చుకొని మీ సచివాలయ పరిధిలో అందరికి నేర్పించాలని సూచించారు , ఈ సందర్భంగా వైద్యాధికారి ఎ. సతీష్ బాబు, యోగా శిక్షకురాలు దుర్గమ్మ అనేక ఆసనాలు వేసి నేర్పించి చక్కటి ఆరోగ్యంగా ఎలా జీవించాలో నేర్పించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటి యం.పి. డి. ఓ. జె.సి. చెన్నారావు, కార్యాలయ పర్యవేక్షకులు డి. విజయ, సీనియర్ సహాయకులు ఐ.ఎస్. తీర్థులు, టైపిస్ట్ పి . ప్రతాప్, స్వచ్ఛ భారత్ యం.ఆర్.సి. బాబురావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27**

అంతర్జాతీయ యోగా డే పురస్కరించుకొని ప్రజలు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యకరంగా ఉండాలని సదుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమంను చేపట్టింది. ఈ సందర్భంగా యోగాంధ్ర మాస ఉత్సవాల్లో భాగంగా చంద్రశేఖరపురం మండల పరిషత్ కార్యాలయంలో యోగా ట్రైనర్ నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఈటి నాయబ్ రసూల్ యోగాంధ్ర కార్యక్రమంను నిర్వహించి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది , మండల సచివాల యాల సిబ్బంది, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పొదిలిలో దేశం నాయకులు ఎల్లమంద గృహానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి



**పొదిలి, పెన్ పవర్, మే 27**

పొదిలి పట్టణంలోని రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద గృహానికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విచ్చేశారు మంగళవారం నాడు ఆమె కడపలో జరగనున్న మహానాడుకు వెళుతూ, మార్గమధ్యంలోనే పొదిలిలో ఎల్లమంద ఇంటికి విచ్చేశారు తమ గృహానికి విచ్చేసిన పాడేరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరీని ఎల్లమంద శాలువాతో సత్కరించి, సాదరంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎల్లమంద తో పాటు రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ యాదవ్, దేశం పార్టీ నాయకులు తానికొండ వెంకట్రావు, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5న సిఎస్పురంలో బండలాగుడు ఎడ్ల పోటీలు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27**

చంద్రశేఖరపురం పట్టణంలో రాచూరి పెద్దమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవముల సందర్భంగా కాపు నాయుడుల ఆధ్వర్యంలో బండలాగుడు ఎడ్ల పోటీలు జూన్ 5 న నిర్వహించునున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు బండలాగుడు ఎడ్ల పోటీలను కనిగిరి మాజీ శాసనసభ్యులు కాపు నేత కదిరి బాబురావు ప్రారంభిస్తారని తెలిపారు గెలుపొందిన ఎడ్ల విజేతలకు మొదటి బహుమతి తులాబందుల చలమయ్య నాయుడు (డాక్టర్స్ ఫార్మసీ,యం.డి నెల్లూరు) రూ.1,00,116/- , రెండవ బహుమతి మా రాసుల రోశయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.75,116/- , మూడవ బహుమతి తిరుమలశెట్టి కిరణ్ కుమార్ నాయుడు(శ్రీకృష్ణ మోటార్స్, శ్రీకృష్ణ గ్రూప్ ఆఫ్ యం.డి చంద్రశేఖరపురం) రూ.50,116/- , నాలుగవ బహుమతి ఆకుపాటి రమణయ్య రియల్టర్ పామూరు రూ.30,116/- , ఐదవ బహుమతి మన్నేపల్లి వెంకటనరసయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.20,116/-, ఆరవ బహుమతి బోయిన మాలకొండయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రాయుడు రూ.15,000/- ఏడవ బహుమతి తోట ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు అశోక్ నాయుడు రూ.10,000/- లు అందజేస్తారని అలాగే కన్సోలేషన్ ఫీజులు మన్నేపల్లి వెంకట్రావు జ్ఞాపకార్థం వారి కుమారులు చెల్లిస్తారని తెలిపారు,సంగిశెట్టి బ్రదర్స్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు పోటీలలో పాల్గొనదలచిన ఎడ్ల యజమానులు తమ పేర్లు జూన్ 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు నమోదు చేసుకోవాలని తెలిపారు పూర్తి సమాచారం కొరకు ఫోన్ నెంబర్లు 9010555511, 9703706530 సంప్రదించవలసిందిగా నిర్వాహకులు తెలిపారు.

# చెత్త ప్రాసెసింగ్ ప్రక్రియ ప్రారంభం



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 27

లేగసీ వేస్ట్ ( పేరుకుపోయిన చెత్త) ని ప్రాసెసింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన తరుణి అసోసియేట్స్ వారు గుత్తికొండ వారి పాలెం లో గల డంపింగ్ యార్డ్ నందు గల 66,000 టన్నుల లేగసీ వేస్ట్ ను ప్రాసెస్ చేసే పని ని మంగళవారం తరుణి అసోసియేట్స్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, గుత్తికొండవారి పాలెం లో గల సుమారు 66,000 టన్నుల లేగసీ వేస్ట్ ని రాబోయే 3 నెలలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. లేగసీ వేస్ట్ ని ప్రాసెస్ చేయుటకు తరుణి అసోసియేట్స్ వారు స్క్రీనింగ్ మెషిన్ ని ఏర్పాటు చేసి ఈ మెషిన్ ద్వారా చెత్త ని ప్రాసెస్ చేసి ప్లాస్టిక్, మిగిలిన చెత్తను పొడి రూపంలో వేరు చేస్తారని తెలిపారు. ఇలా వేరు చేసిన పొడిని రోడ్ల మీద ఉన్న గుంతలను పూడ్చటానికి ఉపయోగించవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ చెత్తను జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ కి తరలించటం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వాయు కాలుష్యం, భూమి కాలుష్యం నివారించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, ఎంఈ చంద్రయ్య,డిఈఈ పద్మజ, అనిల్, ఏఈఈ సౌజన్య, తరుణి అసోసియేట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల గుర్తింపును వెంటనే పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ ఆదేశం**





స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 27

అన్నదాత సుఖీ భవ పథకం కింద లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. వచ్చే నెలలో ఈ పథకం కింద లబ్ధిదారుల ఖాతాలలో నిధులను ప్రభుత్వం జమ చేయనున్నందున క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో దీనిపై దృష్టి పెట్టాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాత సుఖీభవ. సిసిఆర్సీ కార్డుల మంజూరు పై క్షేత్ర స్థాయి అధికారులకు ఆమె పలు ఆదేశాలు జారీ చేశారు. కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ, ఇతర ప్రయోజనాలు లభించడానికి సిసిఆర్సీ కార్డులే ప్రధానమైనందున రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమన్వయ తో కౌలుదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె చెప్పారు. వాస్తవ భూ యజమానుల హక్కులకు భంగం కలుగకుండా సాగుదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు లభించేలా చూడాలన్నారు. గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం పై, ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టరు స్పష్టం చేశారు. ఎక్కువగా అర్జీలు వస్తున్న ప్రాంతాలలో తాను జాయింట్ కలెక్టరు పర్యటించి పిటిషన్లను పరిష్కరిస్తున్న తీరును నిశితంగా పరిశీలిస్తామని చెప్పారు.

జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలక్రిష్ణ మాట్లాడుతూ

సిబిజి,యంఎస్ఎంఈ ఇతర పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములను గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్హులైన వారు ఇళ్ళ స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో ఇళ్ళ స్థలాలు పొందిన లబ్దిదారుల వాస్తవికతను మరోసారి పరిశీలించాలని స్పష్టం చేశారు. మ్యుటేషన్లు, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రతి నెలా మూడవ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నామని ఎలాంటి లోపాలు లేకుండా సమస్యలు పరిష్కరించాలని ఆయన చెప్పారు. వచ్చే నెల నుంచి డీలర్ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున ఉత్సవంగా ఈ కార్యక్రమం జరిగేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫన్స్ లో డిఆర్ఓ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు శ్రీధర్, వరకుమార్, జాన్సన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు – సి సి ఎల్ ఎ జయలక్ష్మి

గ్రీవెన్స్ అర్జీల పరిస్కారం లో నిర్లక్ష్యం తగదని సిసిఎల్ఎ జయ లక్ష్మి చెప్పారు. గ్రీవెన్స్ తో పాటు సర్వే పలు రెవెన్యూ సంబంధిత అంశాలపై ఆమె కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం జిల్లా నుంచి కలెక్టరు జాయింట్ కలెక్టరు, ఇతర అధికారులు పాల్గొన్నారు. గ్రీవెన్స్ లో రెవెన్యూ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నందున వాటి పరిష్కారం పై మరింత శ్రద్ధ పెట్టాలని సిసిఎల్ఎ దిశా నిర్దేశం చేశారు.

# మానసిక ఒత్తిడులను జయించి ప్రక్రియ యోగాసనాలు

యోగ ద్వారా శారీరక మానసిక ఒత్తిడులను ఎదుర్కొనే శక్తి లభిస్తుంది.

యోగాసనాలు వేయటం వలన నిత్యం ప్రశాంతంగా ఆరోగ్యంగా జీవించవచ్చు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోగను తప్పనిసరి చేశారు.

కొమరోలు ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగిన యోగ ఆంధ్ర ప్రోగ్రాం.











కొమరోలు పెన్ పవర్ మే 27

మానసిక, శారీరత ఒత్తిడిలను జయించే ప్రక్రియ యోగ అని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశాల మేరకు మంగళవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో యోగ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీడీవో మస్తాన్ వలి అధ్యక్షత వహించగా, మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య, తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ దేశ ప్రజలందరూ మానసిక శారీరక లేకుండా ఉల్లాసంగా ఆనందంగా జీవనం సాగించాలనే ఆశయంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాను నిత్యజీవితంలో ఒక ప్రక్రియగా నిర్వహించాలని యోగ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. యోగ వలన మానసిక శారీరక ఒత్తిడిలను జయించవచ్చని, నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక మానసిక ఒత్తిడిలను జయించడమే కాక చిన్నచిన్న వ్యాధులను కూడా నివారించుకోవచ్చు అన్నారు .ఈ కార్యక్రమం ఈనెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు కొమరోలు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తారని తెలిపారు. ఐదు రోజులపాటు యోగా ద్వారా పొందిన శిక్షణ ఆధారంగా గ్రామ సచివాలయాల కార్యదర్శులు వారి గ్రామ సచివాలయాల్లో వచ్చే నెల మూడో తేదీ నుంచి నిర్వహించి ప్రజలకు యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలను ప్రత్యక్షంగా వివరించాలన్నారు .ఇక యోగ దినోత్సవం పురస్కరించుకొని జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించే జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు. అనంతరం యోగా మాస్టర్లు జయరామయ్య, పొట్టి సుబ్బారావు, ప్రభుత్వ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్ కార్యక్రమానికి హాజరైన అధికారులు, వివిధ శాఖల సిబ్బందికి యోగాసనాలు వేసి వారితో చేయించారు. యోగ ఆంధ్ర ప్రోగ్రాం మొదటిరోజు అరగంట ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ మండల పరిషత్ కార్యాలయ ఆవరణ లో యోగాసనాల ద్వారా ఉల్లాసంగా ఆనంద వాతావరణం ఏర్పడింది. యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమానికి ఎంపీడీవో మస్తాన్వలి, డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య, ఎంపీపీ అమూల్య ,ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తాసిల్దారు వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీ విద్య, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు,ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి, రెడ్డి చర్ల హోమియో వైద్యాధికారి అంగం ప్రసాద్, , వెలుగు సిసి స్వప్న ,మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, పొదుపు సంఘాల మహిళలు ,ఆశా కార్యకర్తలు ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యోగ మాస్టర్లు వేసి ప్రదర్శించిన సూక్ష్మ ప్రాణాయం, సూర్య నమస్కారం తదితర యోగాసనాలు ఆకట్టుకున్నాయి ఆ కార్యక్రమాలలో అధికారులు సిబ్బంది ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు .ముఖ్యంగా మహిళా ఉద్యోగుల సిబ్బంది అధికంగా పాల్గొనడంతో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తొలిరోజు పండుగ వాతావరణం కనిపించింది.

# యోగ ఆంధ్ర సర్వేలను సమర్ధవంతంగా నిర్వహించండి

నల్లగుంట్ల, దద్దవాడ గ్రామ సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో. డిప్యూటీ ఎంపీడీవో.

గ్రామ సచివాలయాల సిబ్బందికి సర్వే నిర్వహణపై సూచనలు సలహాలు







కొమరోలు పెన్ పవర్ మే 27

ప్రభుత్వం నిర్దేశించిన యోగ ఆంధ్ర సర్వేను సమర్ధవంతంగా నిర్వహించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి గ్రామ సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు.సచివాలయాల తనిఖీలో భాగంగా మంగళవారం ఎంపీడీవో మస్తాన్వలి, డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య కొమరోలు మండలంలోని నల్లగుంట్ల దద్దవాడ గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు .ఆ సందర్భంగా ఎంపీడీవో సచివాలయాల సిబ్బందికి విధుల నిర్వహణ సర్వేల నిర్వహణ పట్ల పలు సూచనలు సలహాలు ఇచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యోగ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు సర్వే నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందని ,అందువల్ల యోగ ఆంధ్ర సర్వేను ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా, సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు .ప్రజలందరూ స్వచ్ఛందంగా యోగా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమాలలో నల్లగుంట్ల, దద్దవాడ గ్రామ సచివాలయాల కార్యదర్శులు కాజా రహమతుల్లా ,కటారు రమణ తోపాటు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న యోగ ఆంధ్ర సర్వే కార్యక్రమాలను పర్యవేక్షించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, యోగా వలన కలిగే ప్రయోజనాలను వారికి వివరించి, మానసిక శారీరక ఒత్తిడి లను తగ్గించుకోవడానికి ,సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యోగా చేయాలని ఆయన ప్రజలకు వివరించారు.



# పసుపుపండుగలో ప్రకాశం నేతలు

కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 27

కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు –2025 పసుపుపండుగ వేడుకలో ప్రకాశం జిల్లా నుంచి మంత్రులు శాసనసభ్యులు, పలువురు నేతలు పాల్గొన్నారు.









# రోహిణిలో రోళ్ళు పగిలే వేళ వర్షాలు

## అప్పుడే చలి ప్రభావం -ఏంటి కాలంలో ఈ మార్పు

## మారుతున్న ఋతువులు -ఈ వేసవిలో రోహిణీ కార్తె మరి లేనట్టేనా???







**గిద్దలూరు పెన్ పవర్ మే 27**

కాలప్రభావం ఏమోగానీ ఋతువులో తేడా ఏమిటని ప్రజలు ముక్కున వ్రే లేసుకుంటున్నారు. సోమవారం నుంచి రోహిణి కార్తె వచ్చింది. సాధారణంగా రోహిణి కార్తె లో ప్రచండ భానుడి ప్రతాపం తీవ్రంగా ఉండి తల్లడిల్లే కాలం. పెద్దల మాటల ప్రకారం రోహిణిలో రోళ్ళు సైతం పగుళ్లు ఇస్తాయని నానుడి అనాధినుండి నెలకొని ఉంది. కానీ ఈ విశ్వావసు నామ సంవత్సరం లో గతానికి భిన్నంగా ఉంది. ఈసారి ముందుగానే రుతుపవనాలు అగమం , వర్షాలు కురవడం జరిగింది. వర్షాలతో సీజన్ కూడా చల్ల బడింది. ఇదేమి కాల మహిమో!! రోహిణి కార్తె అనగానే అందరికి భయమే. తెలుగు పంచాంగం ప్రకారం రోహిణి కార్తె ఎప్పుడు.. ఎప్పుడు మొదలవుతుందా అని టెన్షన్ పడుతుంటారు. ఈ టైంలో ఉండే ఎండలు మాములుగా ఉండవు. ఠారెత్తించేలా భగభగమంటాయి సూర్యుడు. వేసవిలో ఉండే భగభగ వేడి వడ గాడ్పులు ఒక ఎత్తు..ఒక్క ఈ రోహిణి కార్తెలో ఉండే ఎండలు ఒక ఎత్తు. రోహిణీ కార్తెలో ఎండలకి రోళ్లు కూడా పగిలిపోతాయి అనే పెద్దల నానుడి కూడా లేకపోలేదు.అయితే ఈ ఏడాది రోహిణి కార్తె మే 25 ఆదివారం నుంచి జూన్ 8, 2025న ముగుస్తోంది. అంటే దాదాపు 15 రోజుల వరకు ఉంటుందని పంచాంగంలో వివరించారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల బట్టి ఈ ఏడాది రోహిణీ కార్తె ప్రభావం అంతగా ఉండదని అందరి అభిప్రాయం మరి రానున్న రోజుల్లో ఏమవుతుందో చడాల్సి ఉందని అనుకుంటున్నారు ఇప్పటికే వర్షాలు మెండుగానే కురిశాయి. నిత్యం ఆకాశం మబ్బులు పట్టి మేఘావృత్తం అవుతూ నే ఉంది చిరుజల్లులు రాలుతూనే ఉన్నాయి. రోహిణి ప్రభావం ఎక్కడా కనిపించటం లేదు.

## మహానాడు సభకు.. తరలి వెళ్లిన టీడీపీ నాయకులు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 27:**

బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు. సభకు తరలి వెళ్లిన వారిలో కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, టి.డి.పి సీనియర్ నాయకులు యూనిట్ ఇంఛార్జి మాడా శ్రీనువాసరావు, నల్లమోతు వారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్న, బాపట్ల నియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాలశంకర్ రెడ్డి, నాయకులు యువ నాయకులు పిట్టు తిరుమలరెడ్డి పి టి ర్ జంపని రామకృష్ణ, కేసన ఏసుబాబు, కట్టా శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## కడప లో అతి పవిత్రం అయిన అమిన్ పీర్ దర్గాని దర్శించుకున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 27:**

మంగళవారం కడప పర్యటన లో ఉన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కడప లో అతి పవిత్రమైన అమిన్ పీర్ దర్గా ని దర్శించుకున్నారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అమిన్ పీర్ దర్గా ని దర్శించుకోవడం చాలా సంతోషం గా ఉంది అని అన్నారు ఆ అల్లా దయ తో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలి అని అన్నారు.

## ఈ నెల 29 న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుట్టినరోజు వేడుకలు

**వేడుకలు కు సిద్దమవుతున్న ప్రత్తిపాటి గార్డెన్స్**

**జన్మదినం సందర్భంగా మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 27**

చిలకలూరిపేట: మున్సిపల్ కమిషనర్ శ్రీహరి పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నా పెదకాకాని శంకర కంటి వైద్యశాల సహకారంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్న ప్రత్తిపాటి,కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా పేద ప్రజల కు మెడికల్ క్యాంప్ ద్వారా అందిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి,పేద వారికి ఒక వరం లా ఈ మెగా కంటి వైద్య శిబిరాలు... ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న క్యాంపు లు-కమిషనర్ శ్రీహరి...

## మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ జి శ్రావణ్ కుమార్.**



**కావలి పెన్ పవర్- మే 27**

మెప్మా ఆధ్వర్యంలో రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక రైల్వే రోడ్ లోని సి ఆర్ సి బిల్డింగ్ వద్ద స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులతో అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అర్బన్ మార్కెట్ ను మున్సిపల్ కమిషనర్ జి శ్రవణ్ కుమార్ సందర్శించారు అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు రకాల వస్తువులను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు నన్నపనేని సుభాషిని, కార్యదర్శి జ్యోతి ,కోశాధికారి మౌనిక ,సి ఎం ఎం భారతి ,సి ఓ లు కిరణ్, శైలజ, ప్రసన్న, రినా , ఆర్పీలు స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రన్న పాలన

## - కడప వేదికగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నాంది

## -ప్రజాసంక్షేమ అభివృద్ధికి ఆరు శాసనాలు -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 27**

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, కారణజన్ముడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నారని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కడప మహానాడు కమలాపురం ఇన్చార్జిగా కొనసాగుతున్న ఎమ్మెల్యే ఏలూరి నాయకులు కార్యకర్తలతో మహానాడుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల పండుగ మహానాడు అన్నారు. ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం ప్రతి ఏటా నిర్వహించే మహానాడు వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కడప గడ్డ వేదికగా తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని వెల్లడించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి ఈ వేదిక ద్వారా పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. యువ నేత మంత్రి నారా లోకేష్ మహానాడు నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను ప్రకటించారని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర స్థితిగతులను మారుస్తుందని ఆయన వెల్లడించారు. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని , సీఎం చంద్రబాబు తెలుగుజాతి అభ్యున్నతి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. పేదలను సంపన్నులుగా చేసేందుకు, అన్నదాతలను రారాజుగా నిలిపేందుకు నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నా తెలుగు కుటుంబం పేరుతో యువనేత లోకేష్ ప్రవేశపెట్టిన 1. తెలుగు జాతి విశ్వఖ్యాతి, 2. పేదలకు సేవలో సోషల్ రీయింజినీరింగ్స్ , 3. స్త్రీ శక్తి, 4. అన్నదాతకు అండగా, 5. యువగళం, 6. కార్యకర్తే అధినేత శాసనాలు దేశానికే దిక్సూచిగా ఆదర్శంగా మారనున్నాయన్నారు. కడప గడ్డపై మహానాడు ఓ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు అభినందనీయం

## - అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 27**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్ టి రామారావు వ్యవహరించిన కాలంలో తెలుగు భాష పట్ల ఉండే ప్రత్యేక గౌరవంతో హైదరాబాద్ కేంద్రంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును తెలంగాణ ప్రాంతానికి చెందిన భాషా యోధుడు సురవరం ప్రతాపరెడ్డి గౌరవార్ధం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా నామకరణం చేసింది. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు అవరోధం కూడా ఏర్పడింది. సమస్య తీవ్రతను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం రాజమండ్రి కేంద్రంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా గతంలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తరువాత దాని పేరును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీగా మార్పు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ప్రవేశాల పరంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి, ఆంధ్ర ప్రదేశ్ లోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లను మూసివేసే ప్రమాదం ఏర్పడింది. దీనివల్ల ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులకు మరింత నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు కేంద్రంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వల్ల వేలాదిమంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వలన తెలుగు భాషా సాహిత్య సంస్కృతుల పరిరక్షణకు మరింత అవకాశం కలుగుతుందని శాస్త్రి తెలిపారు.

# 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట ఎరువులు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న ఎం.ఏ.ఓ.




**గుడ్లూరు, పెన్ పవర్, మే 27:**

మండలంలోని 16 రైతు సేవా కేంద్రాల పరిదిలోని రైతులకు నేటి నుండి అనగా 28వ తేదీ నుండి 50% రాయితీ పై పచ్చిరొట్ట ఎరువుల కొరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, కావలసిన రైతులు మీయొక్క పరిది లోని రైతు సేవాకేంద్రం నందుగల గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రవి కుమార్ మంగళవారం తెలిపారు. ఏ.ఓ రవికుమార్ మాట్లాడుతూ జీలుగలు పూర్తి ఖరీదు క్వింటా ఒక్కయింటికి రూ.12,300/- సబ్సీడీ రూ.6,150/- రైతు భాగం రూ. 6,150/- అవుతుందని, అదే విధంగా జనుములు పూర్తి ఖరీదు క్వింటా ఒక్కయింటికి రూ.10,900/- సబ్సీడీ రూ.5450/- రైతు భాగం రూ. 5450/- మరియు పిల్లిపెసర పూర్తి ఖరీదు క్వింటా ఒక్కయింటికి రూ.18000/- సబ్సీడీ రూ.9000 /- రైతు భాగం రూ.9000/- లకు లభిస్తాయని తెలిపారు. జీలుగలు, జనుములు 10 కేజీల ప్యాకెట్ లలో మరియు పిల్లిపెసర 8 కేజీల ప్యాకెట్ లలో సప్లయ్ చేయబడునని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొని, రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎంఏఓ తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామస్వామి, అంకాలమ్మతల్లి, పోలేరమ్మతల్లి తిరుణాళ్ళ వేడుకలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 27**

చంద్రశేఖరపురం మండలం లోని దర్శిగుంటపేట పంచాయతీ పరిధిలో గల ఓబ్బిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీరామస్వామి, అంకాలమ్మ తల్లి పోలేరమ్మ తల్లి తిరుణాల అంగరంగ వైభవంగా ఘనముగా జరిగింది. శ్రీరామనవమి పురస్కరించుకొని ప్రతి ఏడాది శ్రీరామస్వామి తిరునాళ్లను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ స్వామి దేవస్థానం మరియు అంకాలమ్మ తల్లి పోలేరమ్మ తల్లి దేవస్థానాలు విద్యుద్వీకరణతో అలంకరణ చేశారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు అర్చకులు గోత్రనామాలతో పూజల నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల తిరుపతిరెడ్డి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాంస్కృతక కార్యక్రమంలో భాగంగా మావిళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి భజన కార్యక్రమం నిర్వహించారు భజన కార్యక్రమంను ఎంపీటీసీ మితికేల ప్రభావతి గురవయ్య పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి ప్రారంభించారు భజన గురువు రావిళ్ళ వెంకటేశ్వర్లు భజన కార్యక్రమమును కొనసాగించారు గ్రామ ప్రజలను విశేషముగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఓబ్బిరెడ్డిపల్లి గ్రామమునకు చెందిన ముత్యాల నరేష్ రెడ్డికి జాతీయ అవార్డు వచ్చిన సందర్భముగా గ్రామస్తులందరూ నరేష్ రెడ్డి తో పాటు తల్లిదండ్రులైన ముత్యాల నారాయణరెడ్డి ప్రభావతిని శాలువతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమాలలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# జైలు జీవితం పరివర్తనకు ఒక అవకాశం

## - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ - జిల్లా జైలును సందర్శించిన ఎస్పీ







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 27**

జిల్లా జైలు యొక్క భద్రత దృష్ట్యా మంగళవారం జిల్లా ఎస్పీ ఒంగోలులోని జిల్లా జైలును సందర్శించారు. జిల్లా కారాగారం పరిసరాలను, ఖైదీల గదులు, జైలు హాస్పిటల్ , తదితర అన్ని ప్రదేశాలను జిల్లా ఎస్పీ తిరిగి పరిశీలించారు. అనంతరం జైలులో అంతర్గత భద్రతపై జైలు అధికారులకు, సెక్యూరిటీ రివ్యూ కమిటీ అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జైలులో ప్రస్తుతం ఉన్న భద్రతా వ్యవస్థ, భవిష్యత్తులో తీసుకోబోయే చర్యలు మరియు ఇతర విషయాలపై చర్చించి పలు సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జైలు భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అత్యున్నత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన భద్రత నడుమ జైలు నడిచేలా అన్నిముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా జైలుతో పాటు జిల్లాలోని సబ్ జైళ్లలో రిమాండ్ లో ఉన్న ఖైదీలను తరలించే సమయంలో పోలీస్, జైలు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, జైళ్లలో భద్రతా లోపాలు తలెత్తకుండా అవసరమైన, అదనపు సిబ్బంది ఉండేలా చూసుకోవాలన్నారు. ఖైదీల గదులు, సాధారణ ప్రాంతాలు, సందర్శకుల గదులు, సిబ్బంది ప్రవేశ ద్వారాల వద్ద క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా, ఖైదీలు అక్రమ వస్తువులు జైలులోకి చేరకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఖైదీలతో సందర్శకుల భేటీని నిబంధనల ప్రకారం మాత్రమే అనుమతించాలన్నారు. మహిళా ఖైదీలకు ప్రత్యేక భద్రత ఉండేలా చూడాలని, జైలు పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని, ఎటువంటి భద్రతా సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొనిరావాలని ఎస్పీ సూచించారు. ఖైదీలకు పునరావాస



కార్యక్రమాలు, వృత్తి నైపుణ్య శిక్షణ అందించాలని, తద్వారా వారు జైలు నుండి విడుదలైన తర్వాత గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి తోడ్పాటు లభిస్తుందన్నారు. ఖైదీల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తూ, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన సత్ప్రవర్తనా చర్యలపై జైలు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంట జైలు సూపరింటెండెంట్ పి. వరుణా రెడ్డి, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామి రెడ్డి, జిల్లా జైలర్ రమేష్, యం.శ్రీనివాసరావు, యన్.శ్రీనివాసరావు, కారాగార వైద్యాధికారి డా. యస్.వి. యస్.బ్రహ్మతేజ, తదితరులు ఉన్నారు.




# ఓగూరు వద్ద ఘోరం

## యువకుడిని గుద్ది బాడీని రెండు కిలోమీటర్లు ఈడ్చుకు వెళ్లిన ప్రవేటు వాహనం



**కందుకూరు పెన్ పవర్, మే 27**

మండలంలోని ఓగూరు గ్రామం వద్ద ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. రహదారి దాటుతున్న వ్యక్తిని ఒక వాహనం ఢీకొన్న సంఘటన ఆదివారం రాత్రి 10 గంటల పైన జరిగింది. ఓగూరుకు చెందిన కల్యాణ్ అనే యువకుడు కందుకూరు నుంచి తమ గ్రామానికి వెళ్తున్న క్రమంలో మాల్యాద్రికాలనీ వద్ద ప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో మృతుడి కాలు మాత్రమే ఉండి.. మృతదేహం మాత్రం రెండు కిలోమీటర్లు దాటి ఓగూరు అవతల రవి గార్డెన్ దగ్గరలో పడి ఉంది. మృతుడి కాలు ఒక్కటే ఆ ప్రాంతంలో చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురై వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహం కోసం రోడ్డు వెంబడి తెల్లవార్లూ వెతికి తెల్లవారుజామున గుర్తించారు. అయితే ఇంత దారుణంగా యువకుడిని గుద్ది రెండు కిలోమీటర్లు ఈడ్చుకు వెళ్ళింది ప్రవేటు ట్రావెల్స్ బస్సుగా తెలుస్తుంది. స్థానికులు, ప్రయాణికులు వివరాలు మేరకు స్రవంతి ట్రావెల్ బస్సు అని సమాచారం. ఆసమయంలో బస్సు అమితమైన స్పీడుతో పోతున్నట్టు అంటున్నారు. మనిషిని గుద్ది అంత దూరం ఈడ్చుకు పోవడం అంటే బస్సు మితిమీరిన వేగంతో వెళ్తునట్టు అర్థమవుతుంది. కొందరు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు తరచుగా మద్యం మత్తులో రాత్రిళ్ళు బస్సులు నడుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## జూన్ 1 నుంచి రేషన్ రేషన్ షాపుల వద్దనే తహసీల్దార్ ఆంజనేయరెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ మే27**

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1 నుండి రేషన్ సరుకులు రేషన్ షాపు వద్దనే పంపిణీ చేయాలని గిద్దలూరు మండలము లోని అందరూ రేషన్ డీలర్ల కు తహసీల్దారు యం. ఆంజనేయ రెడ్డి, ఆదేశించారు తహశీల్దార్ అధ్యక్షతన జరిగిన డీలర్లు అధికారుల సమావేశం లో ఆదేశములు జారీ చేశారు. గిద్దలూరు పట్టణం లో గల ప్రజలు మీ ఏరియా పరిధిలో గల రేషన్ షాపు కు వెళ్లి 1వ తేది నుండి 15వ తేది వరకు రేషన్ సరుకులు తీసుకోవలసినది గా తహశీల్దార్ యం.ఆంజనేయ రెడ్డి, కోరారు ఈ సమావేశమునకు సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్, శ్రీ యస్. రాంనారాయణ రెడ్డి , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, శ్రీ జి. భాస్కర్ , గ్రామ రెవెన్యూ అధికారులు రేషన్ డీలర్లు పాలుగొన్నారు.

# ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి, ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేయాలి

## ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలే వెంగయ్య డిమాండ్

**కందుకూరు పెన్ పవర్, మే 27**

ప్రభుత్వమే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి, పొగాకు రైతులను ఆదుకోవాలని, ఏ పి రైతు సంఘం నెల్లూరు జిల్లా కార్యదర్శి ములే వెంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం నాడు, రైతు సంఘం జిల్లా కమిటీ ఆద్వర్యంలో కందుకూరు పొగాకు వేలం కేంద్రం,26,27, కేంద్రాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. జస్టీస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు, పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేసి రైతులను ఆదుకోవాల్సి ఉంటే, ప్రభుత్వం, తన భాద్యతలను %ళి% డి, తప్పుకొని, ప్రవేట్ సంస్థలకు పెద్ద పీట వేసి, రైతులను నట్టేట ముంచు తుందని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు వలేటి నరసింహం, రావూరి శ్రీను, కూనం బాల కోటేశ్వరరెడ్డి , ఈదర నరసింహారావు , చెంచు రామయ్య మాట్లాడుతూ, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, ఎకరాకు 2లక్షలు పెట్టు బడి పెట్టి, పొగాకు ఉత్పత్తి చేస్తే, పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు. కేజీ 280రూపాయలకు, కొన్ని బే ళ్ళు వేస్తున్నారని, కానీ కొనుగోలు చేయబోయేసరికి , ఏదో ఒక కొర్రి బెట్టి, నోబిడ్ చేస్తున్నారని, దీని వలన మేము తీర్వంగా నష్ట పోతున్నామని , రైతులు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రంగం లోకి దిగి, పొగాకు రైతులను ఆదుకోవాలని, లేకుంటే, పొగాకు రైతులను సమీకరించి, పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని , రైతు సంఘం, జిల్లా కార్యదర్శి, మూ లే వెంగయ్య, గుడ్లూరు మండల



కార్యదర్శి, వర్ధినేని సిద్దయ్య, సిపిఎం జిల్లా కమిటిసభ్యులు ఎస్ ఎ. గౌస్, గుడ్లూరు, ఉలవపాడు మండల కార్యదర్శులు , జి. వెంకటేశ్వర్లు, జి. వి. బి. కుమార్, ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# జాతీయ రహదారిపై గ్రామస్తుల ఆందోళన

**సీతారాంపురం పెన్ పవర్-మే 27**

సీతారాంపురం మండలంలోని పబ్లిడిపల్లి గ్రామస్తులు లింక్ రోడ్డు విస్తరణ చేయాలని జాతీయ రహదారిపై గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.గ్రామంలోకి వెళ్లే లింకు రోడ్డును విస్తరించాలని కోరుతూ మంగళవారం పబ్బులేటిపల్లి గ్రామస్తులు సర్పంచ్ ఆదెయ్య ఆధ్వర్యంలో మైదుకూరు - సింగరాయకొండ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్ తమ గ్రామంలోకి వచ్చే లింకు రోడ్డు ను చిన్నదిగా ఏర్పాటు చేయడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఆ లింకు రోడ్డును వెడల్పు చేసేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తమ గ్రామం నుంచి నిత్యం



ఎంతోమంది విద్యార్థులు మండల కేంద్రమైన సీతారామపురం వెళు తుంటారని వారి శ్రేయస్సురీత్యా జంక్షన్ పాయింట్ లో విద్యుత్ దీపాల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిటిపల్లి సర్పంచ్ ఆదయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసమే సిపిఎం సమైఖ్యతా యాత్రలు

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్




**కావలి రూరల్ - పెన్ పవర్- మే 27**

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కావలి పట్టణంలో మంగళవారం సమైక్యతా యాత్ర ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన ఏరియా ఆసుపత్రి వద్ద నుండి బయలుదేరి కోర్టుసెంటర్, కూరగాయలమార్కెట్ సెంటర్ మీదుగా తిరిగి ఉదయగిరి బస్టాండ్ సెంటర్ కు చేరుకుం ది. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీరులో పెహల్గామ్, లో పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన కాల్పులలో 26 మంది చనిపోయారని, ఇది చాలా బాధాకరమైన విషయ మన్నారు. అందులో కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ సోమిశెట్టి మధుసూదన్ రావు కూడా ఉన్నారన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వాలు అండగా నిలవాలని అన్నారు. కాల్పులు జరిపిన తీవ్రవాదులను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క తీవ్రవాదిని కూడా పట్టుకున్న సందర్భం లేదన్నారు పాకిస్తాన్ పై భారత్ యుద్ధం చేస్తుంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం విరమించాలని కోరినప్పుడు వెంటనే భారత ప్రభుత్వం యుద్ధం విరమించిందన్నారు. భారతదేశంపై అమెరికా అధ్యక్షుడి పెత్తనం ఏమిటని? దీని వలన భారత దేశంసార్వ భౌమత్వందెబ్బతింటుందన్నారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటికీ ఖండించలేదన్నారు. యుద్ధం చేసి ఏమి సాధించారని, ఏమి సాధించకపోగా దాన్ని కప్పి పుచ్చుకునేందుకు బిజెపి పార్టీ తిరంగాయాత్రలుజరుపుతున్నదన్నారు. అందుకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు రెండు మద్దతునివ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదన్నారు. కొంతమంది మతోన్మాదులు దేశ ప్రజల ఐక్యత ను దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని,ఇలాంటి దుర్మార్గాల ను ప్రజలు సమైక్యంగా ఉండి త్రిప్పి కొట్టాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి పార్టీ తీసు కొస్తున్న ప్రమాదకరమైనవిధానాల ను ప్రజలకు వివరించేందుకు సిపిఎం పార్టీ సమైక్యత యాత్రలు జరుపుతున్నదన్నారు. సిపిఎం పార్టీ ఎప్పుడు ప్రజల తరఫున నిలబడిపోరాటాలు చేస్తున్నదన్నారు. బిజెపి, రాష్ట్రంలో ఉన్నకూటమి ప్రభుత్వం కలిసి, తీసుకు వస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ చేసే పోరాటాలలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం పుల్లయ్య, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిపసుపులేటి పెంచలయ్య లు కూడా ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యస్. వెంకయ్య, పసుపులేటి తిరుపాలు,నాయకులు వై. కృష్ణమోహన్,బి.కృష్ణయ్య, మేడ వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు యస్. మధు, ఎం రమణయ్య, ఎస్కే మస్తాన్, బి. రమణయ్య మహిళా నాయకులు ఎం. శైలజ, యమ్. మల్లీశ్వరి తోపాటు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఉద్యాన రైతులకు రాయితీ రెట్టింపు

## ఉద్యాన శాఖ అధికారిని యం సుధామయి

**కావలి పెన్ పవర్ మే 27**

ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పిస్తూ ఇప్పటికే వివిధ పంటలకు అందిస్తున్న రాయితీలను రెట్టింపు చేసినట్లు ఉద్యాన శాఖ అధికారిని యం సుధామయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ (ఎం. ఐ.డి.హెచ్) పథకం ద్వారా ఉద్యాన రైతులకు కొత్త ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుం దని ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాగా రాయితీ అమలు చేస్తుందని అన్నారు. అందులో భాగంగా నూతన తోటల విస్తరణ పథకంలో భాగంగా హెక్టారు మామిడి తోటకు మూడేళ్లకు గతంలో 13,300 నుంచి 16,400 వరకు రాయితీ అందేది అని నూతన మార్గదర్శకాల ప్రకారం ఆ మొత్తం 35,320 నుంచి 54,560 వరకు పెరిగింది అన్నారు.

**నిమ్మ పంటకు**

నిమ్మ పంటకు మూడేళ్లకు గాను 16,004 నుంచి 38,402 కు పెరిగింది.

**డ్రాగన్ ఫ్రూట్**

డ్రాగన్ ఫ్రూట్ కు భారీగా ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రకటించింది అని గతంలో హెక్టారుకు 50 వేలు ఇస్తుండగా తాజాగా దాన్ని 1. 82 లక్షలకు పెంచేసింది అని దీంతో ఈ



పంటను సాగు చేస్తున్న రైతులకు ఎంతో లాభం చేకూరనుందని అన్నారు. సంకరజాతి కూరగాయలకు 20వేల నుంచి 24,000 వేలు. విడిపూల సాగుకు 16,000 వేల నుంచి 20 వేలకు పెంచింది. నేరేడు బొప్పాయి అరటి పంటలకు మాత్రం రాయితి పెంచలేదు. పాత తోటల పునరుద్ధరణ పథకం కింద హెక్టర్ కు రాయితీని 17,500 నుంచి 24 వేల వరకు పెంచింది. రక్షణత్మక సాగు కింద పాలి హౌస్ కు 42.20 లక్షల నుంచి 52 .50 లక్షల వరకు పెంపు చేసింది. మల్చింగ్ కు 16 వేల నుంచి 20 వేల వరకు పెరిగింది. కోత అనంతరం యాజమాన్య పథకం



కింద ఫార్మ్ గేట్ ప్యాక్ హౌస్ కు గతంలో రాయితీ ఇవ్వలేదు. కానీ ఈ ఆర్థిక సంవత్సరం నుంచి 12 .50 లక్షలు రాయితీ ప్రకటించింది. ప్రైమరీ మినీ మాల్ ప్రాసెసింగ్ యూనిట్ కు పది లక్షల నుంచి 12 .25 లక్షల కు సోలార్ పవర్ కోల్డ్ 5. 25 లక్షల నుండి 18. 20 లక్షలకు పెంచినట్లు ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు పెట్టి రాయితీల కోసం కార్యాలయ చుట్టూ తిరిగి విసిగిపోయిన ఉద్యాన రైతులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న చేయూత వారిలో ఆర్థిక భరోసాను నింపుతుందని ఆమె తెలిపారు.

# ప్రజా ప్రతినిధులతో కలసి మహానాడుకు తరలిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్.



**ఉదయగిరి పెన్ పవర్- మే 27**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, టిడిపి శ్రేణులు వివిధ వాహనాల్లో కడపకు మంగళవారం ఉదయం తరలి వెళ్లారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పండుగ వాతావరణంలో, ఎంతో కోలాహలంగా, తెలుగుదేశం జెండాను ఊపి ప్రారంభించారు. నాయకులందరితో కరచాలం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కావలి శాసనసభ్యులు దగుమాటి కృష్ణారెడ్డి వింజ మూరుకు చేరుకోగా, ఆయ నకు సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు టిడిపి శ్రేణులు తో కలిసి ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి శ్రేణులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఎవరికైనా చిన్న ఇబ్బంది కలిగిన తోటి వారు సహాయం అందించాలన్నారు. క్రిటికల్ అయితే పార్టీ కార్యాలయానికి సమాచారం అందించి సహాయం అందుకోవాలని తెలిపారు. మూడు రోజులు జరిగే పసుపు పండుగను పండుగను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి,8 మండలాల కన్వీనర్లు, ముఖ్య నేతలు టిడిపి శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# విద్యుత్ అంతరాయానికి చింతిస్తూ వినియోగదారులకు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నాగార్జున విన్నపం

**కావలి పెన్ పవర్ మే 27**



కావలి పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ, మరమ్మ త్తుల, స్తంభాలను పునరుద్ధించే కారణంగా , ప్రజలకు విద్యుత్ శాఖ వారు పనుల నిమిత్తం వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కాబట్టి విద్యుత్ వినియోగదా రులు సహకరించాలని ప్రజలకు విన్నపం చేశారు. అలాగే మే నెల 27వ తేదీ నుండి సుమారు పది రోజుల పాటు కావలి పట్టణ ప్రాంతాలైన ట్రంకు రోడ్డు మద్దూరు పాడు దగ్గర ఉన్న ఉప విద్యుత్ శాఖ ప్రాంతం నుండి నమస్కార్ హోటల్ వరకు కృష్ణుడి బొమ్మ, పరిసర ప్రాంతాల్లో అలాగే నేమ్స్ పాఠశాల, పరిసర ప్రాంతాలు గీతాంజలి, అపార్ట్మెంట్, నలంద, మసీదు ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆ ప్రాంత ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ముందుగా పత్రికలు, సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తున్నామని కావలి అసిస్టెంట్ ఇంజనీర్ నాగార్జున తెలిపారు. అలాగే ఈ ఈ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు, కళాశాలలకు, వ్యాపారస్తులు, హోటల్స్ కలిగిన అసౌకర్యాన్ని మంచి మనసుతో అర్థం చేసుకొని ప్రజలు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# కావలి డిపోకు రాష్ట్ర స్థాయి "ఇందన సామర్థ్యం" అవార్డు

## బహుకరించిన జిల్లా ప్రజా రవాణాధికారి మురళీబాబు



**కావలి పెన్ పవర్ - మే 27**

డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు నేత్రుత్వంలో సిబ్బంది కావలి డిపోకు ఎపియస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గారి "ఇందన సామర్థ్యం" అవార్డు సాధించారని జిల్లా ప్రజా రవాణాధికారి మురళీ బాబు పేర్కొన్నారు. మంగళవారం కావలి డిపో గ్యారేజ్ నందు జరిగిన కార్యక్రమం లో ఈ అవార్డు ను డిపో మేనేజర్ శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024-25 సంవత్సరంకు గాను, కావలి డిపోకు నిర్దేశించిన ఇందనపొదుపు ( కె యం పి యల్ ) లక్ష్యాన్ని సాధించి ఈ అవార్డును అందుకున్నారని పేర్కొన్నారు. ఈ అవార్డు సాధనలో డిపో మేనేజర్, సూపర్వైసర్ల ప్రేరణ, డ్రైవర్లు మరియు గ్యారేజ్ సిబ్బంది కృషి అభినందనీయం అని ఆయన వివరించారు. కావలి డిపో జిల్లాలోని మిగతా డిపోలకు ఆదర్శంగా నిలుస్తుందని, 2025-26 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలని జిల్లా ప్రజా రవాణాధికారి మురళీబాబు కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) యస్కె ఖాజా మొహిద్దీన్, అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) యం కల్పన, కె యం పి యల్ మెకానిక్ పాండురంగరావు, ట్రాఫిక్ మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

**సీతారాంపురం పెన్ పవర్-మే 27**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు టిడిపి శ్రేణులు వివిధ వాహనాల్లో కడపకు మంగళవారం ఉదయం తరలి వెళ్లారు. అదేవిధంగా సీతారాంపురం నుండి తెలుగు తమ్ముళ్లు కోలాహాలంగా బయల్దేరి





వెళ్లారు. ఎన్టీఆర్ జయంతి సర్వం సందర్భంగా జరిగే ఈ మహానాడు కార్యక్రమానికి తెలుగు తమ్ముళ్లు ఎంతో ఉత్సా హంగా మహానాడు కార్యక్రమా న్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా చింతల శ్రీనివాసులు కోరారు. కార్యక్రమంలో ముత్యం శెట్టి చెన్నకేశవులు. వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు. సోమనుబోయిన రాజశేఖర్. తోట ఏడుకొండలు. నారిశెట్టి అల్లూరయ్య. టిడిపి యువ నాయకులు పసుపులేటి వికాస్ బాబు. తదితరులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కార్యాలయం వద్ద బారులు తీరిన కాటాలు

**కావలి రూరల్ - పెన్ పవర్ - మే 27**

రాష్ట్ర ప్రభుత్వం ఎండీయు వాహనాలను రద్దు చేసిన క్రమంలో మళ్లీ ప్రజలకు రేషన్ సరుకులను అందచేసేందుకు రేషన్ షాపుల డీలర్లు సిద్ధమవుతున్నారు. జూన్ 1వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్ల ద్వారా ప్రజలు రేషన్ తీసుకోవాలని ప్రభుత్వం తెలియచేసిన విషయం తెలిసిందే. దీంతో గత ఐదు సంవత్సరాలుగా మూలనపడేసిన కాటాలను డీలర్లు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా రేషన్ సరఫరాలో బాధ్యత తీసుకుంటామని పేర్కొంటున్నారు. వాటిని గతంలో తమ షాపులలో ఉన్న సరుకులను తూకం వేసే కాటాలను మరమ్మతులు చేసేందుకు, కాటాల పనితీరును అధికారులకు తెలిపేందుకు కాటాలను కావలి తహశీల్దారు కార్యాలయం వద్దకు మంగళవారం తీసుకొచ్చారు. వాటి పని తీరు పరిశీలించి అవసరమైన వాటికి మరమ్మత్తులు చేసేందుకు కాటాలను తీసుకుని వచ్చామని, అధికారుల ఆదేశాలతో 1వ తేది నుండి రేషన్ దుకాణాల నుండి ప్రజలకు సరుకులను అందచేస్తామని తెలిపారు.





## కడప జిల్లాలో టీడీపీ మహానాడు అంగరంగ వైభవంగా జరుగుతుంది

**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్**

ఈ కార్యక్రమానికి విచ్చేసిన మన ముఖ్యమంత్రి జ నారా చంద్రబాబు నాయుడు, జనారా లోకేష్ కి టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గుంటూరు జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ జ కత్తెర హెనీ క్రిస్టినాజ , టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి జ కత్తెర సురేష్ కుమార్జ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ గారు ప్రవేశపెట్టిన 6 శాసనాలు ఎంతో హర్ష నీయమ్ అని తెలియజేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## అధినేత ప్రారంభోపన్యాసం, యువనేత ఉత్తేజభరిత ప్రసంగం మహానాడు ప్రాంగణాన్ని హోరెత్తించాయి

### తొలిరోజు మహానాడు ఆసాంతం అద్భుతంగా జరిగింది : ప్రత్తిపాటి










**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 27**

కడపలో మొదలైన తెలుగుదేశం మహానాడు పండుగలో పాల్గొనడం ఎనలేని సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చింది. తొలిరోజు మహానాడు అట్టహాసంగా ప్రారంభమైంది. తొలుత మహానాడు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నరసరావుపేట పార్లమెంట్ స్టాల్ వద్ద ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేయించిన అనంతరం పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. వేదికపై నుంచి అధినేత చంద్రబాబునాయుడు చేసిన ప్రసంగం పార్టీ శ్రేణుల్ని ఉర్రూతలూగించింది. 43 ఏళ్ల పార్టీ ప్రస్థానంలోని ముఖ్య ఘట్టాలను, ఎదుర్కొన్న సంక్షోభాలు.. సవాళ్లు, కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు వివరించిన తీరు పార్టీ కార్యకర్తల్ని అమితంగా ఆకట్టుకోవడమే గాక, ఆలోచింపచేసింది. అధినేత ప్రసంగం కొనసాగినంతసేపు పసుపు సైనికులు ఈలలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తంచేస్తూనే ఉన్నారు. కీలక నాయకులు, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధుల్ని కలిసి, వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడటం జరిగింది. పలువురు అభిమానులు, కార్యకర్తల విజ్ఞప్తిమేరకు వారితో సెల్ఫీలు దిగి, వారి ఆనందాన్ని, అభిప్రాయాలను పంచుకున్నాను. మహానాడు వేదికపై యువనేత లోకేశ్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు. ఆయన ప్రతి కదలికను నాయకులు, కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా గమనించారు. ముఖ్యంగా నా తెలుగు కుటుంబం పేరుతో ఆయన 6 అంశాల గురించి చెప్పే సందర్భంలో మహానాడు ప్రాంగణం జై లోకేశ్.. జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తింది. పార్టీలో ఏ బాధ్యతలు అప్పగించినా తప్పక శిరసావహిస్తానని, కార్యకర్తలకు న్యాయం చేస్తానన్న లోకేశ్ వ్యాఖ్యలు ఆయన ఇమేజ్ ను, ప్రతిష్టను మరింత పెంచాయనే చెప్పాలి. క్షేత్రస్థాయి పర్యటనలతోనే ప్రజలకు దగ్గరవుతాం..వారి సమస్యలు తెలుసుకోగలుగు తామన్న లోకేశ్ వ్యాఖ్యల్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా. మహానాడులో ప్రదర్శితమైన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలిరోజు మహానాడు ఆసాంతం అద్భుతంగా, ఆలోచనాత్మకంగా సాగింది. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి కుట్రలకు దడవని టీడీపీ

### – కడప గడప గడపా పసుపుమయం..



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్..**

ఈరోజు కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి షణ్ముఖం జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మయ్య కు కడప ఉద్యోగస్తులు సన్మానం జరిగింది, ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మా కడపలో మహానాడు రద్దు చేయాలనే విష ప్రచారానికి, కరోనా పేరుతో దిగారు. ముసుగులు తగిలించుకుని, మేనమామ భుజంపై తుపాకీ పెట్టి, అధికారుల వద్ద ఫిర్యాదులు చేయించారు. కానీ వారి కపటం బయటపడింది మెట్లు దిగుతూనే మాస్కులు విసిరిపారేశారు. వారి దొంగ ఫిర్యాదుల్లాగే, ఈ అస్త్రం కూడా పనికి రాలేదు. తెలుగుదేశం అభిమానులను కడప దరి చేరనివ్వకుండా ఆపడమే వారి నీచమైన పన్నాగం. మొదటి రెండు రోజులు కేవలం నాయకులకు మాత్రమే పరిమితం చేసినప్పటికీ, తొలిరోజు నుంచే కడప నగరమంతా పసుపు ధ్వజాలతో నిండి, మహానాడుకు స్వాగతం పలికింది.రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో, కార్యకర్తలతో కడప జన సంద్రంగా మారిపోయింది. మహానాడు ప్రాంగణం పసుపు సముద్రంలా కన్నుల పండుగ చేసింది. ఇసుకేస్తే రాలనంత జనంతో కిటకిటలాడిన ఈ పసుపు పండుగ, నిజంగానే జన జాతరను తలపించింది డప్పులు, కోలాటాల సందడితో ప్రాంగణం హోరెత్తింది. ప్రతినిధుల నమోదుతో ఘనంగా ప్రారంభమైన ఈ మహానాడులో, ఫోటో ఎగ్జిబిషన్లు, రక్తదాన శిబిరాలతో జోష్ మరింత పెరిగింది. 'జై టీడీపీ.. జై చంద్రబాబు.. జై లోకేశ్' నినాదాలతో కడప దద్దరిల్లింది.ఇక మూడో రోజు కార్యకర్తల సునామీ వస్తుందని తెలిసి, భయంతో వణికి.భారీ వర్షాల దృష్ట్యా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్.జగన్మోహన్‌రెడ్డి రేపటి ప్రకాశం జిల్లా పర్యటన వాయిదా పడింది. వాతావరణం అనుకూలిం చిన తర్వాత శ్రీ జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా పర్యటన విషయమై తదుపరి ప్రకటన చేస్తామని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది' అంటూ వైకాపా సోషల్ మీడియా ద్వారా కపట ప్రకటన చేశారు. సిగ్గులేని తనంతో, వాతావరణం పేరుతో తన పర్యటన రద్దు చేసుకున్న విషయాన్ని మహానాడుకు అంటగట్టాలని చూశారు. ఎండకు, వానకు, చలికి, ప్రాంతానికి, రాత్రికి, పగలుకు, కరోనాకు వెరచే పార్టీ కాదు తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ప్రకాశం జిల్లాలో మహానాడుకు స్థలం దొరకకుండా చేసి, ఫ్లెక్సీలు చింపేసిన జగన్మోహన్ రెడ్డి అహంకారపు అధికార జులుం చూసి కూడా తెలుగుదేశం కార్యకర్తలు ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదు, సునామీలా చుట్టుముట్టి, వైకాపా మట్టిగొట్టుకుపోవడాన్ని ఖాయం చేశారు ఆ రోజే. 'నా కడపకు వస్తున్నారా' అన్న అక్కసుతో.ఇలాంటి పసలేని, బిలిబిత్తిరి ప్రచారాలు చేస్తే, టీడీపీ కార్యకర్తలు మరింత ఆగ్రహంతో, ఉరకలేసే ఏనుగుల గుంపుల్లా ఘీంకారాలు చేస్తూ, దారిలో ఏ అడ్డంకి వచ్చినా తొక్కుకుంటూ వస్తారు. కడప మహానాడును చూసి కడుపు మంట వస్తే ఈనో తాగాలి, రావుగోపాలరావు పాత సినిమా కుట్రల్లాంటి ఈ పన్నాగాలకు, పసుపు సైనికులు మరింత రెచ్చిపోయి, అంకుశం తగిలిన ఏనుగుల్లా దూసుకొస్తున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## గుంటూరు పిచికల గుంటలో పుణ్య శ్లోకం అహల్య బాయ్ హోల్కర్ త్రీ శతాబ్ది ఉత్సవాలు..



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్..**

వివేకానంద యోగ సెంటర్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ శనక్కాయల అరుణ అహల్య భాయ్ హల్కర్ జీవిత చరిత్ర గురించి యోగా శిష్యులకు చెప్పడం జరిగింది ఆమె దేశభక్తి కలిగిన మహిళగా అనేక దేవాలయాలు నిర్మాణం చేసి మహిళా సాధికారతకు మహిళా అభివృద్ధికి ఎన్నో గొప్ప పనులు చేసిన మహాశక్తి వంతురాలు అని రాజ్యంలో రాజనీతి సమ పరిపాలన చేయగలిగిన ఏకైక రాజ మాత అని భర్తను కోల్పోయిన కొడుకుని కోల్పోయిన కుటుంబం లో ఏ ఏలాంటి అడ్డంకులు వచ్చిన ధైర్యం కోల్పోకుండా ప్రజల శ్రేయస్సు కొరకు తనకున్న తెలివితేటలతో యుద్ధము దౌత్య పరంగా కుండా లౌకికంతో చాకచక్యంతో ఎదుటివారిని గెలిచి రాజ్యం యొక్క పేరు ప్రఖ్యాంతులు తెచ్చిన మహిళగా బాల్య వివాహాలు సతీసహగమనం అలా ఇలాంటి దురాచారాలు అప్పట్లోనే మహిళల్లో పోగొట్టి వితంతువులకు ఆస్తులు అందేటట్లు పిల్లలను దత్తత తీసుకునేటట్లు అనేక చట్టాలు సవరణ చేసి నా గొప్ప వ్యక్తి రాణి రాజమాత అహల్య బాయ్ హోల్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు మాట్లాడుతూ అహల్య బాయ్ హోల్కర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన 200 పైగా దేవాలయ నిర్మాణం ఘాటు నిర్మాణం రోడ్ల నిర్మాణం సత్రాల నిర్మాణం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన గొప్ప వ్యక్తి అహల్య బాయ్ హోల్కర్ అని ప్రజా పరిపాలనలో ఎటువంటి విశ్రాంతి లేకుండా 30 సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలన చేసిన ప్రపంచ గొప్ప వ్యక్తిని అనేక పరిశ్రమలు స్థాపించారని కొనియాడారు ఈ కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ మహిళా మోర్చ అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరి యాదవ్ బిజెపిసీనియర్ నాయకులు బజరంగ్ రామకృష్ణ నాలుగో మండలం జనరల్ సెక్రెటరీ చైతన్య కృష్ణ యోగా గురువులు ఆళ్ళ రాజేశ్వరరావు నాగేశ్వరావు ప్రసాద్ రాజేశ్వర రావు కి ముఖ్య శిష్యురాలైనటువంటి జై శ్రీ అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పొగాకు రైతుల నిరసన దీక్ష

**చిలకలూరిపేట పట్టణంలోని ఐటీసీ పొగాకు కంపెనీ ముందు నల్ల బర్లీ పొగాకు ను వెంటనే కొనాలని రైతుల నిరసన దీక్ష చేపట్టారు.**

**రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రి సమక్షంలో కంపెనీలు అంగీకరించిన విధంగా బర్లీ పొగాకు ను వెంటనే కొనుగోలు చేయాలి.**

**రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రి సమక్షంలో లాంఫార్మ్ మీటింగ్ లో 28-4-2025 న కంపెనీలు అంగీకరించిన విధంగా, గత సంవత్సరం కొన్న 15,000 ? తక్కువ కాకుండా క్వింటాల్ బర్లీ పొగాకును కంపెనీల చేత కొనిపించాలి.**

**కంపెనీలు న్యాయమైన ధర ?15,000 కు కొనకపోతే, ప్రభుత్వ సంస్థ మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పొగాకు కొని రైతులను ఆదుకోవాలి.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 27**

పొగాకు బోర్డు పరిధిలోకి బర్లీ పొగాకు ను చేర్చాలి.అనే డిమాండ్లతో ఈ నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా నల్లమడ రైతు సంఘం నాయకుడు పుల్ల రాజమోహన్ రావు మాట్లాడుతూ... రైతుల వద్ద నుండి నల్లబర్లీ పొగాకును వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు కంపెనీలు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయని పక్షంలో ప్రభుత్వం పూనుకొని మార్కెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన కోరారు. రైతులు బాగుంటే వ్యవసాయం బాగుంటుందని ఆయన తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర చెల్లించకుండా అది బాగాలేదు ఇది బాగా లేదని వెనక్కి పంపడం మానుకోవాలని ఆయన అన్నారు. లేని పక్షంలో గంజాయిని బ్యాన్ చేసినట్టు పొగాకును కూడా బ్యాన్ చేయాలని ఆయన కోరారు. ఏ ప్రభుత్వాన్ని తాము విమర్శించడం లేదని రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారి వద్ద ఉన్న పొగాకును గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన వివరించారు. మాజీ మంత్రి వడ్డే శోభనం శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.... గత రెండు మూడు సంవత్సరాలుగా పొగాకు గిట్టుబాటు ధర ఉండటంతో రైతులు పొగాకు వైపు మొగ్గు చూపారని ఆయన అన్నారు. రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశాడు రైతులకు రుణమాఫీలు చేయమని ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ కేంద్రానికి కార్పొరేట్ వ్యక్తుల మీద ఉన్న ప్రేమాభిమానాలు రైతులపై లేదని ఆయన విమర్శించారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు. అలానే ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు చెల్లించి వారిని అప్పుల బాధ నుండి కాపాడాలని కోరారు. ప్రైవేటు వ్యక్తులు కూడా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన విన్నవించారు.

# గ్రౌండ్ లెవల్ లో అనుకున్నంత ఈజీ కాదా

**అనంతపురం, మే 28, పెన్ పవర్:** జేసీ ప్రభాకర్ రెడ్డి సీనియర్ నేత. ఆయన ప్రతి మాట ఆవేశంతో మాట్లాడినప్పటికీ అందులో ఏదో ఒక అర్థం ఉంటుందంటారు. అలాంటి జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కూటమి పార్టీల్లో కొంత ఆలోచనలో పడేశాయి. ఇంకా కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాకముందే జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా అనేశారంటి? అన్న కామెంట్స్ మొదలయ్యాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అద్దం పడుతున్నాయని కొందరు అంటుంటే.. ఏడాదిలోనే ఆయన అలా ఎలా చెప్పేస్తారంటూ మరికొందరు జేసీ వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నారు. జేసీ ఏ సందర్భంలో ఆ వ్యాఖ్యలు చేశారో తమకు తెలియదని అప్పటికే జనం పల్స్ ఎలా తెలుస్తుందని ప్రశ్నిస్తున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఒక సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చాలా తీవ్రమైన పోటీ ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఆయన ఒక్క తాడిపత్రి నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ వ్యాఖ్యలు చేయలేదట. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిపై ఆయన తెలుసుకుని అలా మాట్లాడారని కొందరు టీడీపీ నేతలే చెబుతున్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల ఎన్నికలకు ముందున్న సానుకూలత ఇప్పుడు లేదని అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కూటమికి 164 అసెంబ్లీ స్థానాలు వచ్చాయి. వైసీపీ కేవలం రాష్ట్రంలో పదకొండు ఎమ్మెల్యే స్థానాలకే పరిమితమయింది. అయితే ఈసారి గట్టి పోటీ ఉంటుందని చెప్పడం అంటే జేసీ క్యాలిక్యులేషన్ ఏంటి అన్న దానిపై కూటమి పార్టీల్లో చర్చ జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తుంది. జూన్ 12వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పింఛను నాలుగువేల రూపాయలకు పెంచింది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించింది. మిగిలిన హామీలను అమలుపర్చడానికి వరసగా జూన్ పన్నెండోతేదీ నుంచి క్యాలెండర్ విడుదల చేస్తామని, నెలకు ఒక హామీని అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. వచ్చే నెలలో రెండు ప్రతిష్టాత్మకమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే బహిరంగంగా ప్రకటించారు. డేట్ కూడా చెప్పారు కాబట్టి ఇది ఖచ్చితంగా నాడు అమలు చేయాల్సిందే. ఈ సమయంలో మరో నాలుగేళ్ల పాలన ఉన్న సమయంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే కూటమి ప్రభుత్వ తీరును తప్పుపట్టడమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఏడాది లో హామీలో అమలు పర్చలేదని కొంత అసంతృప్తి ఉన్నా, అవి అమలయ్యాక పరిస్థితుల్లో మార్పు వస్తుందని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. మరొక వైపు కూటమి నేతల మధ్య కీచులాటలు, తలెత్తిన విభేదాలు, టీడీపీలో నెలకొన్న ఆధిపత్య పోరు వంటి అంశాలను చూసి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా వ్యాఖ్యానించి ఉంటారని మరికొందరు అంటున్నారు. మొత్తం మీద జేసీ ప్రభాకర్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ కష్టంగా ఉందని చెప్పి కూటమి పార్టీలను ఇరకాటంలో పడేసినట్లేనని పలువురు కామెంట్ చేస్తున్నారు.

# కర్నూలు జిల్లాలో వజ్రాల వేట, రైతుకు దొరికిన రూ.30లక్షల వజ్రం

**కర్నూలు, మే 28, పెన్ పవర్:** తొలకరి వర్షాలు కురవగానే కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. ఈ ఏడాది వానలు ముందే పలకరించడంతో కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకులాట మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి రూ.30లక్షల విలువైన వజ్రం దొరికినట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది.తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో వజ్రాల వేట ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. తుగ్గిలితో పాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకుతున్న వారితో సందడిగా మారింది.తొలకరి ప్రారంభం కావడంతో కర్నూలు జిల్లా పొలాల్లో వజ్రాల వెదుకులాట మొదలైంది. ఈ క్రమంలో వజ్రాలను వెదుకుతున్న వారిలో ఒకరికి అదృష్టం వరించినట్టు ప్రచారం జరిగింది. కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని పెరవలి కొల్లాపూర్ లక్ష్మీదేవి ఆలయం ప్రాంతంలో ఆదివారం ఒకరికి ఖరీదైన వజ్రం లభించినట్టు తెలుస్తోంద రంగు రాళ్లను వెదుకుతున్న క్రమంలో రూ.30 లక్షల విలువ చేసే వజ్రం దొరికినట్లు సమాచారం అందడంతో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పొలం వద్దకే వెళ్లి వజ్రాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే ఆ సమాచారం ఊరంతా తెలిసిపోయింది. వజ్రం కొనుగోలు గురించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు చేస్తున్నారు.పెరవలికి చెందిన ఓ రైతుకు ఆదివారం వజ్రం లభిం చగా రూ. లక్షన్నర రుపాయలు చెల్లించి ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. ఏటా వర్షాలు మొదలైన సమయంలో పొలాల్లో వజ్రాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలి వస్తారు. అదృష్టం కలిసొస్తే క్షణాల్లో లక్షలు సంపాదించ వచ్చని ఎక్కడెక్కడి నుంచో కర్నూలుకు వస్తుంటారు.ఈ క్రమంలో జొన్నగిరి గ్రామంలో పొలం పనులు చేస్తున్న ఓ వ్యవసాయ కూలికి వజ్రం లభించింది. దానిని స్థానిక వ్యాపారి రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేశాడు. జిల్లాలోని జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, రాంపురం గ్రామాల్లో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి జనం వచ్చి వర్షాకాలం ఎర్ర నేలల్లో వజ్రాన్వేషణ చేస్తుంటారు.ర్నూలు జిల్లాలోని తుగ్గలి, మద్దికెర, జొన్నగిరి, పగిడిరాయి, పెరవలి, మహానంది, మహాదేవపురం ప్రాంతాలకు ఏటా వజ్రాల వేట కోసం జనం తరలి వెళుతుంటారు. తొలకరి వర్షాలకు మట్టి కరిగినప్పుడు వజ్రాలు, విలువైన రంగురాళ్లు బయటపడటం ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. 2021లో ఒక రైతుకు రూ.1.2 కోట్ల విలువైన 30 క్యారట్ల వజ్రం దొరికిందని ప్రచారం జరిగింది. ఖరీదైన రాళ్లను కొనుగోలు చేసే వ్యాపారులు కూడా స్థానికంగా ఉన్నారు.

# సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు

**రాజమండ్రి, మే 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు కనిపిస్తున్నాయి. కామెడీతో పాటు కథ.. సాగతీత.. డైరెక్షన్ ఇలా ఒకటేమిటి.. ఏపీ రాజకీయాల్లో కావాల్సినంత సినిమా కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సమ్మెకు ఎప్పుడైనా దిగే అవకాశముంది. అయితే అది తమ నేతకు సంబంధించిన సినిమా విడుదలయినప్పుడే ఈ థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటన్న ప్రశ్న మాత్రం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ వచ్చే నెల 12వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా జూన్ ఒకటోతేదీ నుంచి సమ్మెకు దిగాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. నిజానికి థియేటర్లకు నష్టం వస్తున్నది జనాల రాక. జనాలు ఎందుకు వస్తున్నారన్న విషయం మాత్రంపై ఎగ్జిబిటర్లు ఇంత వరకూ దృష్టి పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. సినిమాకు వెళితే టిక్కెట్ ధర వందల రూపాయలు ఉండగా, అంతకు మించి చిరుతిండ్ల ధరలు ఉండటం కూడా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసిందనే చెప్పాలి. ఎటూ మూడు నెలల్లో ఓటీటీలోకి వస్తుందని భావించి అంత డబ్బును భరించలేక సినిమాను చూసేందుకు థియేటర్లకు కూడా రాలేకపోతున్నారు. పాప్ కార్న్ నాలుగు వందల రూపాయలా? సమోసా రెండు నూట నలభై రూపాయలా? ఈ రేట్లు బయట చూసుకుంటే ఇంత అబ్ నార్మల్ గా ఉన్నప్పటికీ ప్రభుత్వం కానీ, థియేటర్ల యాజమాన్యం కానీ పట్టించుకోవడం లేదు. మరొక వైపు ఇప్పుడు థియేటర్ల ఎగ్జిబిటర్ల నిర్ణయంతో ఇటు జనసేన అటు వైసీపీల మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఎగ్జిబిటర్లు తమకున్న సమస్యలను చెప్పుకునే వీలుంది. అలాగే వాటిని పరిష్కరించాల్సింది డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు. అందుకే వారు తమ ప్లాట్ ఫారంలో చర్చించి నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. కేవలం థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకుంటే పవన్ కల్యాణ్ సినిమాను దెబ్బ కొట్టినంత మాత్రాన నష్టపోయేది థియేటర్ల యజమానులే. ఆ విషయం వారికి కూడా తెలుసు. కానీ ఇది అటు ఇటు తిరిగి రాజకీయ రంగు పులుముకుంది. దీనిపై పవన్ కల్యాణ్ కార్యాలయం స్పందించడంతో మరింత జటిలమయింది. .. తాము వ్యాపారాలు చేసుకునే వారమని, ప్రభుత్వంతో ఏం సంబంధమని ఎగ్జిబిటర్లు ప్రశ్నిస్తున్నారు. కానీ అదే సమయంలో జనసేన నేతలు కూడా గతంలో పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వం హయాంలో తన సినిమా విడుదల చేసిన సమయంలో చేసిన కామెంట్లతో కూడిన వీడియోలను విడుదల చేస్తున్నారు.ముఖ్యమంత్రిని కలవాల్సిన అవసరం ఏముందనినాడు ప్రశ్నించిన పవన్ ఇప్పుడు ముఖ్యమంత్రిని ఎందుకు కలవలేదంటూ సినీ పెద్దలను ప్రశ్నించడం ద్వారా కొంత నాలుక మడత వేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక చర్చలు జరపడానికి తాము సిద్ధమంటూ ప్రభుత్వం ప్రకటించినా ఎగ్జిబిటర్లు మాత్రం తమ సమస్య ప్రభుత్వం వద్ద లేదని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల వద్దనే ఉందని చెబుతున్నారు. ఈ థియేటర్ల బంద్ మొదలయ్యే అవకాశం పెద్దగా లేకపోయినా ఏపీ రాజకీయాలు మాత్రం ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ చుట్టూనే తిరుగుతున్నాయి.

# కొడాలికి బిగ్ షాక్



**విజయవాడ, మే 28, పెన్ పవర్:** మాజీ మంత్రి కొడాలి నానికి బిగ్ షాక్ తగలనుంది. నేడో, రేపు కొడాలి నాని అరెస్టు కానున్నట్లు తెలుస్తోంది. కేసుకు విచారణకు సహకరించకపోవడం, పారిపోతాడనే కారణంతో ఇప్పటికే కొడాలి నానిపై లుక్ అవుట్ వారెంట్ జారీ చేశారు. అయితే కొడాలి నాని గత కొంత కాలం నుంచి అనారోగ్యం బారిన పడటంతో చికిత్స తీసుకుంటున్నాడు.కొడాలి నానిపై ఇప్పటికే కేసులు ఉన్నాయి. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అలాగే వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించి ఆరోపణలు, టిడ్కో ఇళ్ల పంపిణీ, జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి, విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ ఆరోపణలు ఉన్నాయి. వీటిన్నింటిపై విచారణ జరుగుతోంది.ఇదిలా ఉండగా కొడాలి నాని ఇటీవల హైదరాబాద్ లోని సంధ్య కన్వెన్షన్ లో ఓ వివాహ వేడుకకు హాజరైనట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే నానికి ఇటీవల హార్ట్ ఆపరేషన్ జరిగింది. దీంతో ఆయన హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు.నాని ఆరోగ్యం ఇంకా సెట్ కాలేదని మెరుగౌన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లనున్నట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలోనే కృష్ణ జిల్లా ఎస్పీ నానిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నాని అమెరికా వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ నోటీసులు జారీ అయినట్లు ప్రచారం జరిగింది. మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కొడాలి నానిపై లుకౌట్ నోటీసు జారీ అయ్యింది. ఏపీలో కొడాలి నానిపై ఇప్పటికే అనేక కేసులు నమోదు కావడంతో.. దేశం విడిచి పారిపోతారనే ఊహాగానాలతో ఈ లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. అయితే లుకౌట్ నోటీసులు జారీ చేసిన రోజే మాజీ మంత్రి కొడాలి నాని ట్విస్ట్ ఇచ్చారు.. ఆయన హైదరాబాద్‌లో ఓ శుభకార్యానికి హాజరై అందరికి షాకిచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక వేడుకలో కనిపించారు. ఒక వైపు ఏపీ పోలీసులు విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశామని హడావిడి చేస్తుంటే.. కొడాలి నాని మాత్రం హైదరాబాద్‌లో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశమైంది. ముంబైలో సర్జరీ తర్వాత కొడాలి నాని బయటకు వచ్చారు. ఈ సర్జరీ తర్వాత ఆయన చాలా సన్నగా అయ్యారు.వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. కేంద్ర హోంశాఖలోని ఇమిగ్రేషన్ విభాగం ఆయనపై %ూజ% (లుకౌట్ సర్క్యులర్) జారీ చేసింది. ఆయన వైద్యం కోసం విదేశాలకు వెళ్లే అవకాశం ఉండటంతో కృష్ణా జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. కొడాలి నాని అక్రమాలపై విచారణ జరుగుతుండటంతో ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. గుండె సమస్యతో బాధపడుతూ ముంబైలో సర్జరీ చేయించుకోగా.. ఆయన మెరుగైన వైద్యం కోసం అమెరికాకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ముందు జాగ్రత్తగా %ూజ% జారీ చేశారు.. అలాగే ఆయన పాస్‌పోర్ట్ వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.నానిపై ఇప్పటికే కేసులు నమోదైన సంగతి తెలిసిందే. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. టిడ్కో ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని.. జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది.అలాగే 2022లో నిబంధనలకు విరుద్ధంగా గుడివాడలో క్యాసినో నిర్వహించారని ఆరోపణలు ఉన్నాయి. గుడివాడ ఆటోనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం గోదాము ఖాళీ చేయించారని ఆయనతో పాటు అప్పటి జేసీ మాధవీలత, ఇతరులపై బాధితుడు ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై గుడివాడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భీమేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలకు చెందిన సుమారు 9 ఎకరాల భూమిని కాజేయడానికి ప్రయత్నించారని ఫిర్యాదులు వచ్చాయి. దీనికి సంబంధించిన ఫైలు కనిపించకుండా పోయిందనే ఆరోపణలు వచ్చాయి.. అప్పట్లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదట. ఈ క్రమంలో కొడాలి నానిపై లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు.కొడాలి నాని ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అయితే గుండెం సంబంధిత సమస్యలు ఉన్నాయని.. మెరుగైన వైద్యం కోసం ముంబైకు ప్రత్యేక విమానంలో తరలించారు. అక్కడ ఏషియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండా కీలకమైన కార్డియాక్ సర్జరీలను చేశారు. కొడాలి నాని ముంబైలోనే కొద్దిరోజులు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు.. ఆయన కోలుకున్న తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోనే ఉంటున్నారు.

# ఫీజు రీ ఎంబర్స్ మెంట్ పై సర్వే

**విజయవాడ, మే 28, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులపై సర్వే చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యార్థులు తమ ఫీజు చెల్లింపు రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఫీజు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థి లేదా తల్లి జాయింట్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదులను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్ల ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది.

2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు....గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది.

2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు. దీంతో గతంలో ఫీజు చెల్లించిన వారికి తిరిగి పేమెంట్ నేరుగాం విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఫీజు చెల్లించకపోతే....ఆ బకాయిలను కాలేజీ ఖాతాల్లో, ఫీజు చెల్లిస్తే ఆ నగదును విద్యార్థుల లేదా వారి తల్లి ఖాతాల్లో జమ చేయనున్నారు.ఇందుకోసం జ్ఞానభూమి యాప్‌లో ఓ ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీంతో పాటు సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులు లేదా వారి

తల్లులు గ్రామ, వార్డు సచివాలయాన్ని సందర్శించి ఫీజు చెల్లింపు రసీదులు ఉంటే సమర్పించి బయోమెట్రిక్ వేయాలి.విద్యార్థి కాలేజీకి చెల్లింపు ఫీజు వివరాలు, రసీదులు, చెల్లింపు తేదీ... సచివాలయ ఉద్యోగులకు సమర్పించారు. వారు తమ లాగిన్ లో వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాలు సమర్పించిన తర్వాత విద్యార్థి లేదా వారి తల్లి బయోమెట్రిక్ వేసి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఫీజు రసీదులు లేకపోతే కాలేజీలను సంప్రదించి నకిలీ కాపీలు పొందవచ్చు.రీయింబర్స్మెంట్ సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం బకాయిలను సకాలంలో విడుదల చేయనుంది. ఫీజు కట్టేస్తే నగదు విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేస్తారు. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలు కాలేజీ ఖాతాలో జమ చేస్తారు.

# స్పోర్ట్స్ కోటా లో దొంగాట

**నెల్లూరు, మే 28, పెన్ పవర్:**
క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను సొమ్ము చేసుకునేందుకు కొందరు నేతలు, కొన్ని క్రీడా సంఘాలు ప్రయత్నిస్తున్నాయని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ఆరోపించింది. క్రీడల్లో నకిలీలను తొలగించి.. అసలైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అర్హులకే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపీ మెగా డిఎస్సీ 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శాప్ నిబంధనల తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో డీఎస్సీ క్రీడా కోటా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్లపై వెంటనే దర్యాప్తు జరగాలని ఏపీవోఏ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో భాగంగా చేపట్టిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అవినీతి అక్రమాలకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీవోఏ సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది.క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు సర్టిఫికెట్లను మంజూరు చేస్తాయని, క్రీడల్లో ప్రవేశించిన కొందరు దొంగలు అసలైన క్రీడాకారులకు కాకుండా క్రీడల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేని వ్యక్తులకు సర్టిఫికెట్లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.క్రీడల్లో అక్రమాలతో సంవత్సరాల తరబడి కఠోర శిక్షణ తీసుకుని, నిరంతర శ్రమతో సర్టిఫికెట్ సాధించిన అసలైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతందన్నారు. ఉద్యోగాల భర్తీ సమయంలో క్రీడాకారులు ధరఖాస్తునకు జతపర్చిన క్రీడా సర్టిఫికెట్ అసలైనదా..?, నకిలీదా..? అనే విషయాన్ని క్రీడా సంఘాలు ధృవీకరించాల్సి ఉండగా అవేమి లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడంపై సందేహాలు వ్యక్తం చేశారుడీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీల్లో క్రీడా సంఘాలకు ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఉన్న రోజుల్లోనే జూడో పేరుతో నకిలీ సర్టిఫికెట్లతో సచివాలయాల్లో, పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు పొందారని, దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.జూడోలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను సేకరించి, పూర్తి ఆధారాలతో 2024 సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శాప్‌లో ఉన్న కొందరు అధికారులు నకిలీ సర్టిఫికెట్లకు సూత్రధారులని ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ.., నకిలీలకు, క్రీడా కేటుగాళ్లకు శాప్ కొమ్ము కాస్తున్నారని, జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్లపై తిరుపతిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సర్టిఫికెట్ల వాస్తవికతను రుజువు చేసే ఫాం%-%2 లను గుర్తింపు లేని సంఘాలకు క్రీడా సంఘాలకు శాప్ పంచి పెడుతుందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ టాప్%-%9 ప్రయారిటీ జాబితాను రాష్ట్రంలోనూ అమలు చేయాలని, క్రీడల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ తరువాత మిగిలిన క్రీడాంశాలకు, ఆ తరువాత కేటగిరి%-%బి క్రీడాంశాలకు అవకావం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రీడల్లో రాజకీయ జోక్యం తగదని, అన్ని క్రీడా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు న్యాయం చేసి, నకిలీ క్రీడాకారులు, క్రీడా సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాక్సింగ్, జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్క్వాష్, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, తైక్వాండో, ఫెన్సింగ్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 10 ఏళ్ళ తర్వాత తొలి సారి: తొలి రౌండ్‌లో అజరెంకా 6-0, 6-0తో సంచలన విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫ్రెంచ్ ఓపెన్ లో సీనియర్ ప్లేయర్ విక్టోరియా అజరెంకా సూపర్ విక్టరీతో టోర్నీ ప్రారంభించింది. మంగళవారం(మే 27) జరిగిన తొలి రౌండ్ మ్యాచ్ లో బెల్జియన్ ప్లేయర్ యానినా విక్‌మేయర్‌ను 6-0, 6-0 తేడాతో ఘోరంగా ఓడించింది. కేవలం 45 నిమిషాల్లోనే మ్యాచ్ ముగియడం విశేషం. దీంతో ఓపెన్ ఎరాలో పలు రికార్డ్స్ తన ఖాతాలో వేసుకుంది. ఒక గ్రాండ్ స్లామ్ టోర్నీలో ఒక్క గేమ్ కూడా ఓడిపోకుండా 6-0,6-0 తేడాతో గెలవడం 10 ఏళ్ళ తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘనతను "డబుల్ బాగెల్" అని పిలుస్తారు.

2015లో వీనస్ విలియమ్స్ 35 ఏళ్ల వయసులో వింబుల్డన్‌లో 6-0, 6-0 తేడాతో విజయం సాధించింది. ఈ రికార్డ్ తో పాటు 35 ఏళ్ల వయసులో ఓపెన్ ఎరాలో మహిళల సింగిల్స్ గ్రాండ్ స్లామ్ మెయిన్ డ్రా మ్యాచ్‌ను 6-0, 6-0 స్కోర్‌లైన్‌తో గెలిచిన అతి పెద్ద వయస్కురాలిగా అజరెంకా నిలిచింది. ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 75వ స్థానంలో ఉన్న అజరెంకా దూకుడు ముందు విక్‌మేయర్ నిలబడలేకపోయింది. ఆమె పవర్ ఫుల్ గ్రౌండ్ స్ట్రోక్‌ల ధాటికి ప్రత్యర్థికి సమాధానామే లేకుండా పోయింది.

ఈ విజయంతో రెండో రౌండ్ లోకి వెళ్లిన అజరెంకా.. వన్ ఆఫ్ ది బెస్ట్ ప్లేయర్ కెనిక్ తో తలపడనుంది. రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన అజరెంకా ఫ్రెంచ్ ఓపెన్ లో రెండుసార్లు (2013, 2020) రోలాండ్-గారోస్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఆంద్రీవా, కేనిన్ కూడా తొలి రౌండ్ లో అలవోక విజయాలు సాధించారు.

# క్రికెట్‌లో పెను సంచలనం: 2 పరుగులకే ఆలౌట్.. 424 పరుగులతో ఘోర ఓటమి




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ చరిత్రలో ఊహించని సంచలనం నమోదయింది. ఒక జట్టు చాలా సార్లు తక్కువ స్కోర్లకు ఆలౌట్ అవ్వడం చూశాం కానీ ఒక వన్డే మ్యాచ్‌లో ఒక జట్టు కేవలం రెండు పరుగులకే ఆలౌటవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మిడిల్‌సెక్స్ కౌంటీ క్రికెట్ లీగ్‌లో ఈ సంఘటన జరిగింది. నార్త్ లండన్ సిసి 3వ ఎలెవన్ తో జరిగిన మ్యాచ్ లో రిచ్‌మండ్ సిసి 4 ఎలెవన్ 2 పరుగులకే ఆలౌట్ అయ్యి క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్వల్ప స్కోర్ కు ఆలౌట్ అయిన జట్టుగా చెత్త రికార్డ్ మూటకట్టుకుంది. నార్త్ లండన్ సిసి విధించిన 427 పరుగుల లక్ష్య ఛేదనలో రిచ్‌మండ్ సిసి 4 ఎలెవన్ అనూహ్యంగా 2 పరుగులకే చేతులెత్తేసింది. ఏకంగా 8 మంది డకౌట్ కావడం క్రికెట్ ప్రపంచాన్ని విస్తుపోయేలా చేస్తోంది. రిచ్మండ్ సిసి తరపున టామ్ పెట్రిడ్స్ మాత్రమే తన ఖాతా తెరిచాడు. మిగతా బ్యాటర్లందరూ డకౌట్ అయ్యారు. దీంతో రిచ్మండ్ సిసి 424 పరుగుల తేడాతో ఘోరమైన రికార్డ్ ను తమ ఖాతాలో వేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ సిసి జట్టు 45 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 426 పరుగులు చేసింది. డేనియల్ సిమ్మన్స్ 20 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 140 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఓవరాల్ గా నార్త్ లండన్ ఇన్నింగ్స్ లో 46 ఫోర్లు, 10 సిక్సర్లతో సత్తా చాటారు. రిచ్మండ్ సిసి బౌలింగ్ చాలా పేలవంగా ఉంది. ఆ జట్టు ఏకంగా 65 వైడ్లు.. 16 నో-బాల్స్ తో 92 ఎక్స్‌ట్రాల రూపంలోనే ఇచ్చారు. లక్ష్య ఛేదనలో రిచ్మండ్ సిసి కేవలం 5.4 ఓవర్లలో రెండు పరుగులకే ఆలౌట్ అయింది.

# ఐపీఎల్ ఫైనల్?లో ఆపరేషన్ సిందూర్ సెలెబ్రేషన్స్..
# త్రివిధ దళాధిపతులకు బీసీసీఐ ఆహ్వానం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో వీరోచితంగా పోరాడిన భారత సాయుధ దళాలకు బీసీసీఐ ప్రత్యేక నివాళులు ఇవ్వనుంది. జూన్ 3న అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల ముగ్గురు సర్వీసుల అధిపతులను ఆహ్వానించినట్లు బీసీసీఐ మంగళవారం (మే 27, 2025) తెలిపింది. జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి నావల్ చీఫ్‌గా ఉన్నారు. ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఎయిర్ స్టాఫ్ చీఫ్‌గా ఉన్నారు. ఇటీవలే ఆపరేషన్ సిందూర్ సమయంలో వారి "వీరోచిత ప్రయత్నాలకు" నివాళిగా ఈ కార్యక్రమం ముగింపు వేడుక కూడా ఉండబోతుంది. "ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం పురస్కరించుకొని అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల అధిపతులు, ఉన్నత స్థాయి అధికారులు, సైనికులందరికీ మేము ఆహ్వానం పంపాము" అని బీసీసీఐ సెక్రటరీ సైకియా తెలిపారు. దేశ సాయుధ దళాల "ధైర్యం, నిస్వార్థ సేవ"కు %దీజజ×% సెల్యూట్ చేస్తుందని శ్రీ సైకియా అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడితో ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైంది. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది టూరిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం బైసారన్ పర్యాటక ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి అమాయకులైన టూరిస్టులను కాల్చి చంపారు. ఈ ఘటన పుల్వామా దాడి తరవాత పౌరులపై జరిగిన అతిపెద్ద టెర్రరిస్టు అటాక్ ఇదే. ఈ టెర్రర్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారితో దేశం నలుమూలలనుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులున్నన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025 విషయానికి వస్తే మంగళవారం (మే 27) లీగ్ మ్యాచ్ లు ముగియనున్నాయి. మే 29 న క్వాలిఫయర్ 1.. మే 30 ఎలిమినేటర్.. జూన్ 1 న క్వాలిఫయర్ 1.. జూన్ 3 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ టాప్-4 లో నిలిచి ప్లేయర్ ఆఫ్స్ కు అర్హత సాధించాయి.

# సలార్ 2 ముందు మరోటా..?

రెబల్ స్టార్ ప్రభాస్ సలార్ వచ్చి రెండేళ్లు అవుతుంది. సలార్ 1 సీజ్ ఫైర్ అంటూ ఒక కొత్త సెన్సేషన్ క్రియేట్ చేశాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ ప్రభాస్ కాంబో సినిమా ఎలా ఉండాలో ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా వచ్చింది. ఐతే సలార్ 1 కాదు సలార్ 2 లో అసలు రచ్చ ఉంటుందని తెలుస్తుంది. వరద రాజ మన్నార్ వర్సెస్ దేవల ఫైట్ ఎలా ఉంటుందో సలార్ 2 శౌర్యాంగ పర్వంలో చూడాల్సిందే. ఐతే సలార్ 1 రిలీజ్ చేసే టైం కి సలార్ 2 ని ఏడాదిలో మొదలు పెట్టాలని అనుకున్నారు. కానీ ప్రభాస్ వరుస సినిమాల వల్ల అది కుదరలేదు.సలార్ 1 తర్వాత ప్రభాస్ కల్కి పార్ట్ 1 చేశాడు ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ ఉంటుంది కానీ ఫౌజీ రిలీజ్ ఎప్పుడన్నది తెలియాల్సి ఉంది. ఇక సలార్ 2 విషయం అయితే లెక్క తేలట్లేదు. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా ఎలా లేదన్నా మరో ఏడాది పైన పట్టేలా ఉంది. సో సలార్ 2 ఇప్పుడప్పుడే జరిగేలా లేదు. ఈలోగా ప్రభాస్ కమిటైన సినిమాలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఐతే ప్రశాంత్ నీల్ తారక్ సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ మరో కొత్త సినిమా కమిటైతే మాత్రం ప్రశాంత్ నీల్ సలార్ 2 ని పక్కన పెట్టి తను కూడా వేరే సినిమా చేసే ఛాన్స్ ఉంటుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 కి చిక్కుముడి వీడేలా లేదు.



ప్రభాస్, ప్రశాంత్ నీల్ ఇద్దరు కలిసి కనీసం ఏడాదిన్నర రెండేళ్లు టైం కేటాయిస్తేనే సలార్ 2 సినిమా పూర్తవుతుంది. ముఖ్యంగా సలార్ 1 లో మిస్సైంది అనిపించిన ఆ కిక్ ని సలార్ 2 తో ఇవ్వాలని ప్రశాంత్ నీల్ గట్టిగా ఫిక్స్ అయ్యాడు.ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ తో సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ కూడా ఫ్రీ అవ్వాల్సి ఉంటుంది. లేదంటే సలార్ 2 ఇంకా లేట్ అయ్యే ఛాన్స్ లు ఉన్నాయి. హొంబలే ప్రొడక్షన్స్ ప్రభాస్ తో 3 సినిమాల అగ్రిమెంట్ చేసుకోగా అందులో సలార్ 2 కూడా ఒకటని తెలిసిందే. ఐతే ప్రభాస్ ఎంత త్వరగా డేట్స్ ఇచ్చి సినిమా పూర్తి చేస్తే అంత మంచిదని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## నేహా ఫ్యాషన్ ప్లేబుక్‌ని రహస్యంగా దొంగిలించిందా?



## ఆకాంక్ష పూరి ఆరెంజ్‌లో చంపేసింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com